## ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

**ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చ!**
**ప్రపంచ శాంతి భద్రతలపైనా సమాలోచనలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫోన్ సంభాషణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల అగ్రనేతలు ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా సమీక్షించారు.


మిగతా 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో కీలక మలుపు..

**8 మందిపై బినామీ చట్టం కింద కేసులు**
**దేశంలోనే ఇదే తొలిసారి కేసు నమోదు**

హైదారాబాద్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): అక్రమాస్తుల కేసులో సస్పెండ్ అయిన తెలంగాణ మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి కేసులో సంచలన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే భారీగా ఆస్తులను గుర్తించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ).. ఆ తర్వాత చేపట్టిన దర్యాప్తు ఆధారంగా ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 01 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 205 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పంటలకు కనీస మద్దతు ధర పెంపు

- 2,610కు చేరిన క్వింటా గోధుమలు
- రబీపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- ఢిల్లీలో ట్రాఫిక్ పరిష్కారానికి చర్యలు
- ఏఐ సాయం తీసుకుంటామని వెల్లడి



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రబీ పంటలకు సంబంధించి 2027–28 సీజన్‌కు మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జౌ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ.25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు ₹675 చొప్పున పెంపుదల చేశారు. ఆ తర్వాత రేప్‌సీడ్, ఆవాలకు క్వింటాలుకు ₹413 చొప్పున పెంచారు. మసూర్ పంటకు క్వింటాలుకు ₹390, బార్లీకి (జౌ) క్వింటాలుకు ₹136, శనగలకు క్వింటాలుకు

# గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం





- సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- గత ప్రభుత్వం సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ధి
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు
- సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సిఎం రేవంత్
- కేసీఆర్ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తా..
- కరీంనగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కలెక్టరేట్ నూతన భవన సముదాయం ప్రారంభం
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరణ
- అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ శ్రీకారం

సిరిసిల్ల, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్రమే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కరీంనగర్

మిగతా 2లో..

## అదనపు డిక్లరేషన్ తొలగింపు

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఫారం-6లో కీలక మార్పు చేసిన ఈసీ
- సర్ పూర్తయిన రాష్ట్రాలకు వర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే వారికి సంబంధించిన ఫారం–6లో కీలక మార్పు చేసింది. సర్

మిగతా 12లో..

## అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

- ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..
- దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు
- అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన..
- కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు




న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతి పత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

మిగతా 2లో..

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

- వచ్చే ఎన్నికల్లో సిఎం అభ్యర్థిని నేను కాదు
- కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉండబోదు
- రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదారాబాద్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా

మిగతా 12లో..

## అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

- 'నో యూపీఐ డే' నిరసనను విరమణ
- నిర్మలా సీతారామన్‌తో వ్యాపారవేత్తల భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి.

మిగతా 12లో..

## చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం

**ఎలాంటి మార్పు లేదని ప్రకటించిన కేంద్ర ఆర్థిక శాఖ**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి): చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026–27 ఆర్థిక సంవత్సరం

మిగతా 12లో..




# సంపాదకీయం

## డ్రాగన్ తో చర్చలు సఫలీకృతం అయ్యేనా!?

భారత్ తో డ్రాగన్ మళ్లీ కలిసేందుకు సిద్ధమైంది. గత విద్వేషాలకు స్వస్తి పలుకుతూ భారత్ తో సుస్థిర బంధం ఏర్పరుచుకోవడానికి చైనా తహతహ లాడుతోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తదనంతర పరిణామాలతో భారత్ విమానయాన సంస్థలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేసింది. దీంతో పాకిస్తాన్ మీదుగా వెళ్లాల్సిన భారత విమానాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఐరోపా, ఉత్తర అమెరికా వైపు వెళ్లే విమానాలు ఇతర మార్గాల్లో వెళ్తున్నాయి. దీనివల్ల ప్రయాణ సమయం, నిర్వహణ ఖర్చు పెరగడం వల్ల విమానయాన సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని హోటాన్ మీదుగా విమానాలు నడిపేందుకు అనుమతివ్వాలని డ్రాగన్ ను కోరుతోంది.అయితే ఇన్నాళ్లూ భారత్ చేసిన ఈ ప్రతిపాదనపై చైనా స్పందించడం లేదు. కానీ తాజాగా బ్రిక్స్ సదస్సు సందర్భంగా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ భారత్‌లో పర్యటించినప్పుడు.. ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనా అధికారులతో భారత అధికారులు చర్చలు జరుపుతున్నారు. భారత విమానయాన సంస్థలకు ప్రత్యామ్నాయ మార్గంగా జిన్‌జియాంగ్ గగనతలాన్ని ఇచ్చేందుకు భారత్.. చైనాతో చర్చలు జరుపుతోందని అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని వారు స్పష్టం చేశారు.జిన్‌పింగ్ ఢిల్లీ పర్యటనకు ముందు, చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, ఆరు సంవత్సరాలుగా నిలిపివేసిన మార్గాన్ని పునరుద్ధరిస్తూ.. సెప్టెంబర్ 21 నుండి గ్వాంగ్‌జౌ-న్యూఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి, భారత్-చైనా సరిహద్దు వెంబడి నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో ఇదొక భాగం. భారత్-చైనా మధ్య పునఃప్రారంభించిన తొలి భారతీయ విమానయాన సంస్థ ఇండిగో. గత అక్టోబర్‌లో కోల్‌కతా-గ్వాంగ్‌జౌ మధ్య ఇండిగో సర్వీసులను పునఃప్రారంభించింది. నవంబర్‌లో ఢిల్లీ-గ్వాంగ్‌జౌ మధ్య కూడా భారత్-చైనా ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1న ఢిల్లీ-షాంఘై సర్వీసులను నడిపింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చైనా మీదుగా ఇతర దేశాలకు వెళ్లేందుకు భారత్ అనుమతులు కోరుతోంది. మరోవైపు భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్- చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావితమయ్యాయని వివరించారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పరిష్కారం కాగానే, సంబంధాలు మెరుగుపడటం సహజమని అన్నారు. మేము ఒక అత్యంత ప్రాథమిక సూత్రానికి వచ్చాం. సరిహద్దు పరిస్థితే మన సంబంధాల స్థితిని నిర్ణయిస్తుంది. సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా, సంబంధాలు మాత్రం సాధారణంగా ఉండాలని ఆశించడం సాధ్యం కాదు. సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్న కొద్దీ, మన సంబంధాలు కూడా సాధారణ స్థితికి వస్తాయి. సంబంధాలు సాధారణ స్థితికి రావడం వల్ల మన ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుంది. ఒక నిర్దిష్ట సమస్యపై మాత్రమే పూర్తిగా దృష్టి సారించి, తద్వారా నష్టపోయే పరిస్థితిని నేను కోరుకోను. నాకు అనుకూలమైన పరిష్కారం దొరికితే, దానినే ఎంచుకోవడానికి నేను ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. మన మధ్య సంబంధాల్లో ప్రతిష్టంభన లేదా క్షీణత అనేది వాస్తవానికి మనలో ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. పైగా దీనివల్ల మూడో పక్షాలే లాభపడతాయి. ఇదే విషయాన్ని భారత్ చాలా కాలంగా చైనాకు చెబుతోంది. అలాగే, 'ఇతరులకు ప్రయోజనం చేకూర్చే సమస్యలో మనం చిక్కుకుపోకూడదు' అనే అత్యంత ప్రాథమిక దౌత్య సూత్రాన్ని కూడా మేము నిలకడగా పాటించాం. ఏ కారణం చేతనో, చైనా పక్షం దీనిని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. అయితే, ఆ సుదీర్ఘ ప్రతిష్టంభన మన ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడలేదని నా అభిప్రాయం. అది వారికి కూడా ఏ విధంగానూ మేలు చేయలేదు. మన సంబంధాల్లో మెరుగుదల అనేది కేవలం చైనాతోనే కాకుండా, ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాల్లోనూ మన స్థానాన్ని బలోపేతం చేస్తుందని నేను భావిస్తున్నాను." అని జైశంకర్ అన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బ్రిక్స్ ( సదస్సు కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం వంటి పరిణామాలు జరిగాయి. మరోవైపు సీమాంతర ఉగ్రవాదమే భారత్‌కు ఉన్న ప్రధాన ఆందోళన అని విదేశాంగమంత్రి ఎా.జైశంకర్ అన్నారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రపంచంలో మరే దేశం కూడా భారత్‌లా ఉగ్రవాద బాధితురాలిగా లేదన్నారు. కీలకమైన ఈ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోకపోతే ద్వైపాక్షిక సంబంధాలపై కచ్చితంగా ప్రతికూల ప్రభావం పడుతుందని జైశంకర్ హెచ్చరించారు. మరోవైపు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైతే ఇరు దేశాల సంబంధాలు మరింత మెరుగుపడతాయని జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రంప్ హయాంలో అమెరికా-పాకిస్థాన్ మధ్య బంధం బలపడుతున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏదిఏమైనా ఇరు దేశాల మధ్య చర్చలు ఫలించి గగనతలంపై విమానాల రాకపోకలు మళ్లీ పునఃప్రారంభం కావాలి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఇతర సమస్యలపై కూడా అధికారులు దృష్టి సారించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో కీలక మలుపు..

మొదటిపేజీ తరువాయి..

రంగంలోకి దిగింది. దీంతో ఈ కేసులో దర్యాప్తు సంస్థలు ఏసీబీ, ఐటీ మరింత దూకుడు పెంచాయి. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల చట్టం కింద కేసులు నమోదు చేశాయి. ఇది దేశంలోనే తొలిసారిగా బినామీ లావాదేవీల చట్టం కింద ఇలాంటి కేసుల నమోదు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. జూన్ 27వ తేదీన నమోదైన ఈ కేసులో భాగంగా తెలంగాణ, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లు వంటి ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. మొత్తం 16 ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ దర్యాప్తులో కొన్ని ఆస్తులు ఇతర వ్యక్తుల పేర్లపై ఉన్నప్పటికీ వాటి వెనుక భీమ్‌రెడ్డి పెట్టుబడులు ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. దీంతో బినామీ ఆస్తుల కోణంలోనూ దర్యాప్తును అధికారులు చేపట్టారు. బినామీ ఆస్తులకు సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు ఏసీబీ అధికారులు కోర్టు నుంచి సెర్చ్ వారెంట్లు పొందారు. చార్టర్డ్ అకౌంటెంట్ వెంకటేష్ సహా మొత్తం 8 మంది ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఈ సోదాల్లో ఆస్తులకు సంబంధించిన పత్రాలు, నగదు, బంగారం, ఇతర కీలక ఆధారాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల కొనుగోలుకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. ఆ ఆస్తులకు అసలు యజమాని ఎవరు అనే అంశాలను దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్నాయి. ఏసీబీ దర్యాప్తులో లభించిన సమాచారాన్ని పరిశీలించిన ఐటీ శాఖ.. భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. బినామీ పేర్లపై ఉన్న ఆస్తులకు అసలు పెట్టుబడులు ఎవరివి.. ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలం ఏంటి.. ఆస్తులను ఎవరు కంట్రోల్ చేస్తున్నారు వంటి అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించారు. బినామీ చట్టం కింద నమోదైన కేసుల నేపథ్యంలో సంబంధిత ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## అక్టోబర్ 2 నుంచి
# 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస్థ లను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న ఢిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సైతం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. దేశంలో జీవితకాల సంపూర్ణ చట్టపరమైన రక్షణను అనుభవిస్తున్న ఏకైక పౌరుడు జ్ఞానేష్ కుమార్ అని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు.

## గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని
# కూల్చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు



సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలవాల్సి ఉంటున్నారు. రాష్ట్రంలోని దాదాపు పదిన్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4 కోట్ల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బలమైన వారధులుగా ప్రభుత్వ ఉద్యోగులు నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నాడు ఆయన నూతనంగా నిర్మించిన కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన పేదలకు చేరాలంటే ఉద్యోగుల కష్టపడే తత్వమే కీలకమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టరేట్‌కు సమస్యలతో వచ్చే ప్రజలను సొంత కుటుంబ సభ్యుల్లా భావించి వారికి సాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, మిగిలిన సమయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. మంచి పేరు వచ్చినా, చెడ్డపేరు వచ్చినా ఉద్యోగుల వల్లేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కేవలం 3 శాతం మంది ఉద్యోగులు 97 శాతం ఉన్న ప్రజలకు సేవ చేయడం ఎంతో శ్రమతో కూడుకున్న పని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఉద్యోగుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పనిచేయడం లేదనే భావన ప్రజల్లోకి వెళ్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్నెన్ని నిధులు కేటాయించినా వాటిని క్షేత్రస్థాయిలోకి చేరవేయాల్సింది ఉద్యోగులేనని గుర్తుచేశారు. నూతనంగా ప్రారంభించిన కలెక్టరేట్ కార్యాలయం పేద ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడాలని సూచించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లాలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లు చేశారు. సిరిసిల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభ జరిగే ప్రాంగణం, హెలిప్యాడ్, సీఎం రేవంత్ ప్రయాణించే మార్గాల్లో రూట్ క్లియర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు ట్రంప్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించారు. భారత్, అమెరికా మధ్య పరస్పర వాణిజ్యం, రక్షణ బలోపేతం, స్వచ్ఛ ఇంధన వనరులు, కీలక అధునాతన సాంకేతిక రంగాలలో సహకారాన్ని మరింత విస్తరించడంపై ఇద్దరు నేతలు దృష్టి సారించారు. ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించేందుకు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలు కొనసాగుతున్న తరుణంలో ఈ ఫోన్ కాల్ చర్చ జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తించింది. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన భద్రతా ఒప్పందాల అమలుపై నేతలిద్దరూ సమాలోచనలు జరిపినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. సైనిక రంగంలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఇరు దేశాల రక్షణ పరిశ్రమల అనుసంధానాన్ని వేగవంతం చేయడంపై చర్చించారు.


IN THE COURT OF DISTRICT JUDGE-1 AND
CHAIRMAN MOTORACCIDENT CLAIMS TRIBUNAL AT BHOKAR
DISTRICT NANDED(MAHARASHTRA)

**PUBLIC NOTICE / PAPER PROCLAMATION**

M.A.C.P. No. 13/2024
Swarupa Boinwad V/s. Sunitabai Jadhav

**To,**
Respondent No **1. Sunitabai W/o Ganesh Jadhav,**
R/o Rajesh Tanda, Purspur, Adilabad (Adhrapradesh)

WHEREAS the above named Claimant has filed the aforesaid Motor Accident Claim Petition before the Hon'ble Motor Accident Claims Tribunal at Bhokar seeking compensation in respect of the motor vehicle accident dated 23/04/2024.

Notice/summons issued to you at your last known address could not be served upon you/has been returned unserved despite due efforts.

It is the contention of the above named petitioner/s that you are not receiving the summons and notices intentionally and avoiding to accept the same. Therefore, the petitioner/s requested the Honourable Court to issue paper proclamation against you and the same is granted by this court.

You are hereby warned to appear before this court i.e. District Court-1 Bhokar, District Nanded (Maharashtra State) on 19.11.2026 at 11.00 a.m.

You are hereby also warned that if you fail to appear before this court on the date and time mentioned above, the matter will be proceeded exparte against you.

Given under my hand and seal of the court. This the 28/09/26.

Sd/-
**Sr. Clerk,**
Civil Appeal Section,
District court-1, Bhokar,
Dist. Nanded (Maharashtra State)

"By Order"
Sd/-
**Superintendent,**
District Court-1, Bhokar,
Dist. Nanded (Maharashtra State)



తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము ఆదిలాబాద్

**ప్రాథమిక నోటిఫికేషన్**

(30/2013 RFCTLARR ఆక్ట్ సెక్షన్ 11(1) క్రమము)

కలెక్టర్ ఫైల్ నెం.ఙ1/1305/ఖానాపూర్/2014 — తేది: 26.09.2026
గెజిట్ నెంబరు : P.N.U/SEC 11(1)/9-C/2026 — తేది: 26.09.2026

తెలంగాణ ప్రభుత్వము, ఆదిలాబాద్ జిల్లా, ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని ఖానాపూర్ గ్రామములో ప్రజాప్రయోజనాల కోసమై అనగా ఉమ్మడి వినియోగ విమానాశ్రయం/ఎయిల్ ఫీల్డ్ అభివృద్ధి కొరకు విస్తీర్ణము ఎ.2.22 గుంటల భూమి అవసరమని భావించనైనది.

తెలంగాణ ప్రభుత్వము రాష్ట్ర రోడ్డు రవాణా మరియు భవనాల (విమానాశ్రయాల) శాఖ, ప్రతిపాదిత భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఎయిర్పోర్టు నిర్మాణ నిమిత్తము భూసేకరణ కొరకు భూసేకరణ పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు హేతు బద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు (RFCTLARR-2013) లోని చాప్టర్-II మరియు-III ల నుండి సామాజిక ప్రభావ అంచనా (SIA) మరియు ఆహార భద్రతలను సెక్షన్ 10-ఎ (తెలంగాణ సవరణ) చట్టం 21/2017 ప్రకారం మినహాయింపు ఇస్తూ జి.ఓ.యం.ఎస్.నం. 40, ట్రాన్స్పోర్ట్ రోడ్డు రవాణా మరియు భవనం (విమానాశ్రయాల) శాఖ, తెలంగాణ ప్రభుత్వము తేది 01.08.2026 రోజున జారీ చేసి మరియు ఇట్టి విషయము తెలంగాణ రాజపత్రము నెంబరు 160/2026, తేది: 12.08.2026లో ప్రచురితమైనది.

ఈ ప్రాజెక్టు భూసేకరణ పనులను చేపట్టుటకుగాను G.O.Ms.No.139, Revenue (JA & LA) Dept., Dt: 20.08.2015 ప్రకారము జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్‌గారి ఉత్తర్వులు నెంబరు G1/1305/2014-2, తేది: 01.08.2026 భూసేకరణ అధికారిగా రాజస్వ మండలాధికారి, ఆదిలాబాద్ గారిని నియమించినారు.

43వ సెక్షన్ (RFCTLARR-2013) ననుసరించి G.O.Ms.No.6 Revenue (JA & LA) Department, Dated: 17.01.2017 క్రమము ప్రాజెక్టు పాలనాధికారిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ గారి ఉత్తర్వు నెంబరు. G1/1305/2014-1, తేది: 01.08.2026 ద్వారా నియమించడం జరిగినది.

కావున పైన తెలిపిన ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని ఖానాపూర్ గ్రామములోని సుమారు విస్తీర్ణము ఎ.2.22 గుంటల భూమి యొక్క వివరములు పైన పేర్కొనిన ప్రాజెక్టు నిర్మాణము కొరకు దిగువ తెలుపనైనది.

**షెడ్యూల్**

గ్రామం : ఖానాపూర్ — మండలము : ఆదిలాబాద్ (అర్బన్) — జిల్లా : ఆదిలాబాద్

| క్ర సం ఖ్య | సర్వే నం | శీర్షిక | భూమి రక | SDR ప్రకారం సేకరణలో ఉన్న భూవిస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూ,ప, ఉ,ద | చెట్లు: రకము | చెట్లు: నంబరు | నిర్మాణం: రకము | నిర్మాణం: నిర్మితమైన శాల్యం | అభిప్రాయం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 48/4/2 | పట్టా | మెట్ట | 1.0400 | బొర్రా కుంట రాజన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| 2 | 48/4/3 | పట్టా | మెట్ట | | బొర్రా కుంట రాజన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| 3 | 48/4/4 | పట్టా | మెట్ట | | బొర్రా కుంట రాజన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| మొత్తము | | | | 1.0400 | | | | | | | |
| 4 | 49/1/1 | పట్టా | మెట్ట | 0.1400 | తులసీరాం, స్వామి, భగవాన్ తండ్రి నడిపి గంగన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| 5 | 49/1/3 | పట్టా | మెట్ట | 0.1400 | అభినవేణి గంగాధర్ తండ్రి గంగన్న | - | - | - | - | - | - |
| 6 | 49/4/4 | పట్టా | మెట్ట | 0.1500 | బొర్రా కుంటరాజన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| 7 | 49/1/2 | పట్టా | మెట్ట | 0.1500 | బోయిని నడిపిగంగన్న తండ్రి లింగన్న | - | - | - | - | - | - |
| మొత్తము | | | | 1.1800 | | | | | | | |
| వెరసి మొత్తము | | | | 2.2200 | | | | | | | |

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ అనుమతి లేకుండా నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఈ నోటిఫికేషన్‌లో పేర్కొనబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు/ అభివృద్ధి పనులు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూమి యొక్క ప్లాన్, ఏదైన పని దినములు మరియు పని వేళలలో జిల్లా కలెక్టరు, ఆదిలాబాద్/రాజస్వమండలాధికారి, ఆదిలాబాద్ గారి కార్యాలయములలో తనిఖీ చేసుకోవచ్చును.

జిల్లా కలెక్టర్ సముచిత ప్రభుత్వము ఎంత భూమిని స్వాధీనము చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం తన క్రింది అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైనా ప్రదేశంలలోకి ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుసుకొనుటకు బోర్ వెయ్యుటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ (15)(1)లో పేర్కొన్న అంశాలపై ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపిన భూములతో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు (60) దినములలోపు జిల్లా కలెక్టర్/భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

భూ యజమానులు, ఆసక్తి గల వ్యక్తులు వారి భూనష్టపరిహారము మరియు ఆర్ & ఆర్ ఎంటైటిల్మెంట్స్ (R&R Entitlements) సంప్రదింపుల ద్వారా పరిష్కారం చేయదలుచుకుంటే వారు తమ అభ్యర్థనలను, ఫారం E-1 మరియు E-2 (G.O.Ms.No. 120, Revenue (JA & LA) Dept., Dt: 30.06.2017) ద్వారా ఎప్పుడైనా సమర్పించవచ్చును.

సం/-. రాజస్వమండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్

సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆదిలాబాద్

సం/-. జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్

DIPR RO.NO: 941/LA/PP/Advt/Agency/2026-27

## కబ్జాకు గురైన అల్లం వారి కుంటపై విచారణ చేపట్టిన జాయింట్ కలెక్టర్







**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులో సర్వేనెంబర్ 160, 161 లో ఉన్న 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురైందని గత నెల రోజులుగా పోరాడడమే కాకుండా, వారం రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం, ప్రధాన రహదారిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. సామాజిక పోరాట సమితి నాయకుడు సముద్రాల శంకర్, సిపిఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి, ఆకుల మధు, బాల్త సుధాకర్,అల్లం సురేష్ లు ఈ నెల 28 న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్ వినతిపత్రం అందజేశారు.దీంతో కలెక్టర్ కుమార్ దీపక్ జాయింట్ కలెక్టర్ వి.రాములు ను అట్టి కుంటపై విచారణ చేపట్టాలని ఆదేశించగా బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రేండ్లగూడ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వి.రాములు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను సంయుక్త కుంటపై సర్వే చేసి నివేదిక అందచేయాలని, రెండు వారాల్లో పూర్తి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్కయ్య, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏ ఈ శ్రావణ్, డిప్యూటీ తాసిల్దార్ మస్కూర్ అలీ, గిర్ధవర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించుకున్న అటవీ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు



**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ కలమడుగు బీట్ లోని మురిమడుగు గ్రామ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఐదు ఎకరాల అటవీ భూమిని ఒక వ్యక్తి ఆక్రమించుకున్నాడు. జన్నారం, ఇంధనపెల్లి రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ ఆధ్వర్యంలో ఆక్రమించుకున్న అటవీ భూమిని స్వాధీనం చేసుకొని భూమి చుట్టూ జెసిబి సహాయంతో కందకం తవ్వించి ట్రెంచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా అక్రమ కలప రవాణా చేసిన, వన్యప్రాణులను వేటాడిన కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాళ్లపేట ఎఫ్ఆర్ఓ వికాస్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్లు మమత, విజయ్ కుమార్, సాగరిక, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.శేషారామ్ నాయక్,బీట్ అధికారి అనిల్ నాయక్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి



**బెజ్జూర్ 30 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జన ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచులు దుర్గం సరోజ, సండే పద్మలతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.మహిళలు ఇంటి వద్దనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని, కుటుంబానికి ఆసరాగా నిలవవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాకీర్ హుస్సేన్, రామడుగుల రమేష్, చిలుముల స్వప్న ప్రభాకర్ పలువురు అమీరుద్దీన్, నరేందర్ గౌడ్. సెండె శంకర్. తెలంగాణ జావిద్.సంజీవ్. సాయి. శ్రీకాంత్. అరుణ్. తిరుపతి.శ్రీశైలం. క్రాంతి, విజయ్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సమావేశం...



**బెజ్జూర్క 30 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మండలంలోని ఆర్ఎంపి పిఎంపి భవనంలో మండల అధ్యక్షుడు రాజలింగు ఆధ్వర్యంలో బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ఎంపి మరియు పిఎంపీలకు శిక్షణ ఇచ్చే దిశగా ఉన్నది కాబట్టి మిత్రులు తమ పరిధిలోనే ప్రథమ చికిత్స నిర్వహిస్తూ పరిధికి మించి చికిత్స చేయకుండా ఉంటే త్వరలో అందరికీ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ మాట్లాడుతూ మీయొక్క అనుభవాల సర్టిఫికెట్లు బయోడేటాలను ఇచ్చినచో గవర్నమెంట్‌కు అందజేసి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్పేట్, చింతలమానేపల్లి, అధ్యక్షులు వీరాచారి, చౌదరి హరి, జిల్లా కోశాధికారి సదానందం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, గౌరవాధ్యక్షులు భాస్కర్, మండలా ఆర్ఎంపి పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు

– ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు – జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని వచ్చే నెల అక్టోబర్, 1 నుండి 31 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.

సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# తెలంగాణ రక్షణ సేనలో చేరిన పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు





పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

**నేరడిగొండ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ బలోపేతమే లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తోంది. మండలంలోని మాదాపూర్, గుత్పాల, నేరడిగొండ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీగా టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

మండల కన్వీనర్ బానోత్ వసంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చేరికల కార్యక్రమానికి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ/పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: రాథోడ్ బాపురావు**

ఈ సందర్భంగా రాథోడ్ బాపురావు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు, నాయకులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలే కీలక పాత్ర పోషించాలన్నారు.

**గ్రామాల్లో తిరుగులేని శక్తిగా మారుస్తాం: బానోత్ వసంత్**

అనంతరం మండల కన్వీనర్ బానోత్ వసంత్ మాట్లాడుతూ... మండలవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. కొత్తగా చేరిన వారిని కలుపుకొని, గ్రామ కమిటీలను బలోపేతం చేస్తూ ప్రజాక్షేత్రంలో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. రాథోడ్ బాపురావు నాయకత్వంపై నమ్మకంతోనే పార్టీలో చేరామని, పార్టీ పటిష్టతకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ చైర్మన్ అయూబ్, నాయకులు ఆత్రం రఘునాథ్, వివిధ గ్రామాల పెద్దలు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంతింటి కల కోసం సీఐటీయూ కమిటీలను బలోపేతం చేస్తున్న కార్మికులు

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి



**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సొంతింటి కల సాధనతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై యువ కార్మికులు పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరుతున్నారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి అన్నారు. శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పీ-3 గనిపై గోదారి భాగ్యరాజు ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువ కార్మికులు సీఐటీయూలో చేరగా, వారికి తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నూతన పిట్ కార్యదర్శిగా సాయిళ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా ఆషాడం రమేష్, మైన్ ఇన్‌చార్జిగా ఇత్తినేని వెంకటేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా మాదాసు విజయ్, దొంతుల సాయి, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జిగా చీకట్ల సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్. రాజేందర్, గుల్షన్ కుమార్, తోట విజయ్, ఏ రిలే ఇన్‌చార్జిగా వెంగళ శ్రీనివాసును నియమించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సొంతింటి కల కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాన్ని గుర్తించి యువ కార్మికులు పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరడం అభినందనీయమన్నారు. యువ కార్మికులకు సీఐటీయూ నూటికి నూరుపాళ్లు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సింగరేణి యాజమాన్యం యువ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అర్హత ఉన్న పనుల్లో కాకుండా ఇతర పనులకు కొంతమంది యువ కార్మికులను పంపిస్తున్నారన్నారు. విద్యార్హతలు ఉన్న కార్మికులకు క్లర్క్, ఎస్అండ్‌పీసీ తదితర పోస్టుల్లో అవకాశాలు కల్పించేందుకు అంతర్గత నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్ జరగని ఎస్అండ్‌పీసీ పోస్టులను కూడా యువ కార్మికులు, కార్మికురాళ్లతో భర్తీ చేయాలని కోరారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల అసమర్థత కారణంగా ఖాళీల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలమయ్యారని తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. వేలాది మంది అర్హత కలిగిన కార్మికులు అంతర్గత నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తమ విద్యార్హతలకు తగిన పని చేయలేక కొంతమంది కార్మికుల్లో నాగాలు పెరుగుతున్నాయని, వారిని కౌన్సిలింగ్ చేసే సమయంలో సమస్యకు అసలు కారణాలను గుర్తించి, వారి అర్హతలకు అనుగుణంగా పని కల్పించాలని సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న యువ కార్మికుల విద్యార్హతలకు అనుగుణంగా బాధ్యతలు అప్పగిస్తే వారు తమ నైపుణ్యాలను వినియోగించి సంస్థ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తారని తుమ్మల రాజారెడ్డి తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- డీజేలు, అనుమతి లేని డ్రోన్ల వినియోగంపైనా నిషేధం..
- ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 30, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం, అనుమతి లేకుండా డ్రోన్లు ఎగురవేయడం, అలాగే ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించడంపై నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని కమిషనర్ తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 1.అక్టోబర్ 2026 నుంచి 1,నవంబర్ 2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే ధ్వనుల వినియోగంపై ఉన్న నిషేధాజ్ఞలను కూడా పొడిగించినట్లు అంబర్ కిషోర్ ఝా తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే ధ్వనుల వినియోగంపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల్లో ప్రజలను సమీకరించేందుకు డీజేలను వినియోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. డీజే ధ్వనులకు సంబంధించిన నిషేధాజ్ఞలు కూడా 1.అక్టోబర్ 2026 నుంచి 1,నవంబర్ 2026 వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్--1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా డ్రోన్లను వినియోగించే వారిపైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఎ) నుంచి (ఎఫ్), సెక్షన్ 22(2)(ఎ), (బి), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్--1348 నంబర్ IX ఫసలీ, పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2026 ఉదయం 6 గంటల నుంచి 01-11-2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు. ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కమిషనర్ స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డీజే ధ్వనుల వినియోగం, అనుమతి లేని డ్రోన్ల వినియోగం, నిషేధాజ్ఞలను ఉల్లంఘించి కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అంబర్ కిషోర్ ఝా కోరారు.

## పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్

సామేలా గ్రామంలో సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో పరిశీలన



**వాంకిడి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని సామేలా గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ లబ్ధిదారుల ఇంటింటి వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు గ్రామ సర్పంచ్ వాడై సంతోష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విలాస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను పరిశీలించారు. లబ్ధిదారుల ఆధార్ పింఛన్‌కు సంబంధించిన వివరాలు అర్హత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పింఛన్ అందేలా పారదర్శకంగా వెరిఫికేషన్ చేపడుతున్నట్లు సర్పంచ్ సంతోష్ తెలిపారు కార్యక్రమంలో సిబ్బంది పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పంచాయతీ లక్ష్యం



**వాంకిడి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని కిరిడీ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న తాగు నీటి సమస్యను పంచాయతీ పాలకవర్గం గుర్తించి తక్షణమే పరిష్కరించింది సమ స్యను గుర్తించిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక సర్పంచ్ ఉపసర్పంచ్ మాజీ సర్పంచ్ తెలిపారు గ్రామంలో ఏ సమస్య తలెత్తినా పంచాయతీ దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేం దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పంచాయతీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు ప్రజలు సకాలంలో సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం పాలకవర్గంతో పాటు గ్రామస్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ జోన్ రద్దు కోసం బంద్ విజయవంతం



**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్ లోని కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని,ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని కోరుతూ సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమాచారి ఇచ్చిన పిలుపు మేరకు జన్నారం మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. గత 39 రోజులుగా పోరాడుతున్న భూమాచారికి మద్దతుగా వర్తక, వ్యాపార సంస్థలు, హోటళ్లు, ఫెర్టిలైజర్ షాప్‌లు, ఇతర వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించాయి. దీంతో మండల కేంద్రంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాలు నిర్మానుష్యంగా కనిపించాయి. కవ్వాల్ టైగర్ జోన్‌ను రద్దు చేయాలని, స్థానిక ప్రజలతో పాటు తాపీ మేస్త్రిల సంఘం ఈరోజు తమ పనులను నిలిపివేసి మద్దతు ప్రకటించింది. టైగర్ జోన్ సమస్య ప్రభుత్వం పరిష్కరించాలని బంద్ సందర్భంగా స్థానికులు డిమాండ్ చేశారు.

## సర్పంచ్ పై కార్యదర్శికి ఫిర్యాదు చేసిన తండా వాసులు



**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని ఇంధనపెల్లి గ్రామ సర్పంచ్ తమ తండా లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇంధన పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భాన్యా తాండ వాసులు బుధవారం రోజున పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలో త్రాగు నీటి సమస్య,డ్రైనేజి సమస్య,వీధి దీపాలు లేకపోవడం ,శానిటైజేషన్ వంటి చాలా సమస్యలు ఉన్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.వినతిపత్రం అందచేసిన వారిలో పలువురు తండా వాసులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

- మఖ్తల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకులు రామలింగం



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ రంగారెడ్డి పాలమూరు జిల్లాలకు సంబంధించి నిరుద్యోగ గ్రాడ్యుయేట్ అభ్యర్థులంతా ఓటు హక్కును వెంటనే నమోదు చేసుకోవాలని బుధవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మఖ్తల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకులు రామలింగం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.
మఖ్తల్ నియోజకవర్గంలో డిగ్రీ మూడు సంవత్సరాలు పూర్తయి ఉండాలి గతంలో ఎమ్మెల్సీకి ఓటు వినియోగించిన ప్రతి ఒక్కరు మళ్ళీ నూతనంగా ఫామ్ 6 నింపి నమోదు చేసుకోవాలి ఈ యొక్క ఓటు హక్కును ఆన్లైన్ ద్వారా కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంది తక్షణమే నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ అందరు కూడా ఈ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యా వ్యవస్థలో అనేక మార్పు తీసుకొస్తానని అని కళ్ళ బోల్లి మాటలు చెప్పి నిరుద్యోగులను నిండుగా ముంచిన రేవంత్ ప్రభుత్వానికి రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి రుచి ఏమిటో నిరుద్యోగులు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు సంవత్సరాలు గడిచిన విద్యాశాఖ మంత్రి లేదు! ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అబద్ధపు మాట్లాడిన రేవంత్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ఓడగొట్టడానికి కంకణబద్ధులై ఉండాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

## భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే రీ-సర్వే ప్రధాన లక్ష్యం

-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ-సర్వేను పూర్తి పారదర్శకతతో, కచ్చితత్వంతో చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం ముస్లాయిపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఫ్రీ రీ సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీను రైతులతో మాట్లాడి రి సర్వే యొక్క ప్రాముఖ్యతను ప్రయోజనాలను రైతులకు వివరించారు. అలాగే లైసెన్స్



పొందిన సర్వేయర్లతో మాట్లాడి రీ సర్వేను సకాలంలో పూర్తి చేయడానికి పనులను వేగంగా క్రమ పద్ధతిలో నిర్వహించాలని వారికి సూచించారు. ధరణి సమస్యలు, గెట్టు తగాదాలు, సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే రీ-సర్వే ప్రధాన లక్ష్యం అన్నారు. సర్వే సమయంలో రైతులు తమ భూ పత్రాలను సిద్ధంగా ఉంచుకుని, సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్,సర్వేయర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్లో పౌష్టికాహార లోపం రాకుండా చూడాలి

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపం రాకుండా చూడాలని, ఇందుకోసం వారికి క్రమం తప్పకుండా సరైన మోతాదులో పౌష్టికాహారాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరామ్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను బిజెపి నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా పిల్లలు, గర్భిణీ మహిళలు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల తగిన అవగాహన కల్పించడం జరుగుతుం



దన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఐరన్ లోపంతో బాధపడితే పుట్టబోయే పసిపిల్లలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇందుకు గాను గర్భిణీ మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయశ్రీ, నాయకులు వెంకట రాములు, ప్రతాప్ రెడ్డి, ఆడేం సత్యనారాయణ, నరసింహారెడ్డి, సురేష్, జావేద్ హుస్సేన్, అంగన్వాడీ టీచర్లు అనసూయ, రేవతి, ఆశ వర్కర్ అమీనా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు 467 మంది ఇంటర్వ్యూకు హాజరు

- 165 పోస్టుల భర్తీకి కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ
- 494 మంది దరఖాస్తు.. 467 మంది అభ్యర్థుల హాజరు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జిల్లాలో ఖాళీగా ఉన్న 165 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న 494 మంది అభ్యర్థుల్లో 467 మంది హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తన ఛాంబర్‌లో నిర్వహించారు. అభ్యర్థుల వివరాలను పరిశీలించి ఇంటర్వ్యూ ప్రక్రియను కొనసాగించారు. ఇంటర్వ్యూ ప్యానెల్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం పాల్గొన్నారు.



## పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-పశువుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామములోని పరిశీలించారు.గ్రామంలోని పశు పోషక రైతులకు ఈ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవలు,కృత్రిమ గర్భధారణ చేయించుకున్న పశువుల వివరాలు,సంతానోత్పత్తికి సంబంధించిన అంశాలపై పశువైద్యులను అడిగి తెలుసుకుని పశువులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీసి ముద్ద చర్మ వ్యాధి,జబ్బ వ్యాధి,గొంతు వాపు తదితర వ్యాధుల నివారణకు పశువులకు టీకాలు అందుతున్నాయా,ఎంతమంది పశువుల కు టీకాలు వేశారు, ఇంకా ఎన్ని పశువులకు టీకా లు కేంద్రానికి వచ్చిన రైతులు,పశు పోషకులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి పశువులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి,అవసరమైన సమయంలో పశువైద్యులు అందుబాటులో ఉంటున్నారా,టీకా లు సకాలంలో వేస్తున్నారా,కృత్రిమ గర్భధారణ సే వలు అందుతున్నాయా వంటి అంశాలను రైతుల ను అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువులకు ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సేవలు అందించాలని పశువైద్య సిబ్బం దికి సూచించారు.కృత్రిమ గర్భధారణ ద్వారా పశు వుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచ డంతో పాటు నాణ్యమైన పశుసంపద అభివృ ద్ధికి అవకాశం ఉంటుందని,అర్హత కలిగిన పశువు లకు కృత్రిమ గర్భధారణ సేవలు సకాలంలో అందే లా చూడాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని పశువుల పూర్తి వివరాలను నమోదుచేసుకోవడంతో పాటు పశువులకు వేసిన టీకాలు,అందించిన వైద్య సేవలు,కృత్రిమ గర్భధారణ తదితర వి





ప్రాథమిక పశు వైద్య కేంద్రములో కొనసాగుతున్న ఫెర్టిలిటీ క్యాంప్,కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించి క్యాంప్‌లో పశువులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించి పశు వైద్యులు,సిబ్బందిని కార్యక్రమనిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని,పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చేపడుతున్న కృత్రిమ గర్భధారణ కార్యక్రమ అమలు తీరును కలె వేయాల్సి ఉంది అనే వివరాలను పశువైద్యు లను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో పశువుల సంఖ్య,నమోదైన పశువుల వివరాలు, పశువుల ఆరోగ్యపరిస్థితి,వ్యాధుల వ్యాప్తి నివారణకుతీసుకుంటున్న చర్యలు,పశువులకు వ్యాధులు సోకినప్పుడు వెంటనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని,వ్యాధులు వ్యాప్తిచెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పశువైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం పశువైద్య సమీపంలోని పశు వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.పశుసంపద అనేది రైతుల జీవనోపాధికి ముఖ్యమైన ఆధారమని,పశువుల ఆరోగ్యం మెరు గ్గా ఉన్నప్పుడే పశుపోషక రైతులకు ఆర్థిక ప్రయో జనం చేకూరుతుందని,పశువులకు అవసరమైన టీకాలను సకాలంలో అందించడం ద్వారా వివిధ అంటువ్యాధులను నియంత్రించవచ్చని,గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంత పర్యవేక్షిస్తూ, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అవసర మై న వైద్య వరాలను పద్ధతిగా నమోదుచేయాలని,పశువైద్య కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.కలెక్టర్ వెంట బిజినపల్లి తాహసిల్దార్ మునీరుద్దీన్,ఎంపీడీవో,నందివడ్డేమాన్ గ్రామం సర్పంచ్ తిప్పిరెడ్డి సుగుణమ్మ,ఉప సర్పంచ్ చింతల నాగరాజు,వార్డు సభ్యులు,పశుసంవర్ధకశాఖ అధికారులు,పశువైద్యులు,సిబ్బంది,రైతులు ఉన్నారు.

## పుస్తకమే మీ ఆయుధం..

- చదువుతోనే ఆర్థిక స్వాతంత్ర్యం
- నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక
-విద్యార్థినులు తమతో తామే పోటీ పడుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): పుస్తకమే విద్యార్థినులకు గొప్ప ఆయుధమని,కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందాలని అందించే ఆహార పదార్థాల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థినుల తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ వారితో నేరుగా మాట్లాడి చదువులో వారి ప్రగతిని తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు అడిగి వారి విషయ పరిజ్ఞానం, చదువు నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థినులు చదువుపై పూర్తి దృష్టి సారించి, తమతో తామే పోటీ పడుతూ ప్రతిరోజూ కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్‌లోని రెండు సంవత్సరాలను ఎంతో కష్టపడి చదివితే జీవితాంతం సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందని కలెక్టర్ విద్యార్థినులకు తెలిపారు. ఇప్పటి నుంచే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని, ఏ ఉద్యోగం సాధించాలనే దానిపై





జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థినులకు సూచించారు. చదువుతోనే ఆత్మవిశ్వాసం,ఆర్థిక స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని, ఎవరి మీదా ఆధారపడకుండా సొంత కాళ్లపై నిలబడేలా ఇప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఉట్కూర్ మండల బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, డార్మెటరీ, మరుగుదొడ్లు, వంటగది, స్టోర్ రూమ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన పల్లీలతో పాటు ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం కష్టపడి చదివి, పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థినులకు మంచి విద్యతో పాటు చక్కటి వాతావరణం, అవసరమైన సౌకర్యాలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినులను సొంత పిల్లలుగా భావించి వారి విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయినిలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ కమిషనర్ రాజయ్య, గురుకుల పాఠశాల/కళాశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

-ఆసరా పింఛన్లపై లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్
-అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందాలి

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలుతీసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. బుధవారం బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించారు.ఈ సం దర్భంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించి పో స్టాఫీస్ద్వారా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల వి వరాలను సంబంధిత అధికారులనడిగి తెలుసుకు పింఛన్లు సకాలంలో అందుతున్నాయా,పింఛన్ తీ సుకొనే సమయంలో లబ్ధిదారులు ఇబ్బందులు





ఎ దుర్కొంటున్నారా అనే విషయాలను స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు ఎరుకలి బాల మ్మ,దివ్యాంగ పింఛన్ లబ్ధి దారుడు మ్యాతరి బు చ్చయ్యతో కలెక్టర్ నేరుగామాట్లాడి,పింఛన్ అందు తున్న తీరును,పింఛన్ పొందడంలో ఎదురవుతు న్న సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం పిం ఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను పోస్టుఆ ఫీస్ అధికారులనుంచి సేకరించగా దివ్యాంగ పిం ఛన్ లబ్ధిదారు బుచ్చయ్య తనకు ప్రభుత్వం నుం చి పింఛన్ అందుతోందని,తనకు ఇందిరమ్మ ఇల్లు, వీల్‌చైర్ అందజేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు,వీల్‌చైర్ కు లబ్ధిదారుడి అర్హతను నిబంధనల ప్రకారం పరిశీలిం చి అర్హత ఉన్నట్లయితే అవసరమైన చర్యలు చేప ట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధు లు,దివ్యాంగులు,వితంతువులు, ఒంటరి మహిళ లు,చేనేత కార్మికులు,గీత కార్మికులు,ఇతర అర్హులై న వర్గాలకు ఆర్థికభరోసాను కల్పిస్తున్నాయని,క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి పింఛన్లు సకాలంలోఅందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,పింఛన్ల పంపిణీలో లబ్ధిదా రులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారు లు నిరంతరం పర్యవేక్షించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ,అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకా ల ప్రయోజనాలు చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అథ్లెటిక్స్‌లో వనపర్తి కీర్తి కొనసాగాలి

- జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు జిల్లా క్రీడాకారుల ఎంపిక

వనపర్తి, సెప్టెంబరు 30 (ప్రజాజ్యోతి): క్రీడల్లో వనపర్తి జిల్లా కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ అన్నారు. నవంబరు 14 నుంచి 16 వరకు హైదరాబాద్ సదాశివపేటలోని కామ్‌కోల్ వోక్సెన్ యూనివర్సిటీలో జరగనున్న 20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్–2026కు వనపర్తి జిల్లా జట్టును ఎంపిక చేశారు. బుధవారం వనపర్తిలోని డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియం మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాకిటి శ్రీధర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనడమే ముఖ్యమని, గెలుపోటములు సహజమని, రెండింటినీ సమానంగా స్వీకరించి మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సహకరిస్తున్న విజ్ఞాన్ కళాశాల, వాగ్దేవి కళాశాల, బచపాన్ పాఠశాల, బండారు రఘు తదితర దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపిక



కార్యక్రమానికి వనపర్తి సీఐ రత్నం, జిల్లా డీవైఎస్‌వో టి. సుధీర్‌కుమార్‌రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నందిమల్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంపికైన కార్యక్రమంలో పీడీలు నందన్, జబ్బర్, మహేష్, పీఈటీలు బసవరాజ్, ఉమాశంకర్, అజయ్, పులేందర్, ప్రవీణ్, శోభ, మాలతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## "ఎకరానికి 70 వేల నష్టపరిహారం ఇవ్వాలి"

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎల్ దేశ్యనాయక్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో) అచ్చంపేట మండలం లోని చెంచు పలుగు తండా రైతుల పంట పొలాలను సిపిఎం అచ్చంపేట నియోజకవర్గం బృందం బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ మేరకు గిరిజన రైతులతో వారి పంట నష్టం వాటిల్లిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ మాట్లాడుతూ.. కొన్ని ఎకరాల భూమిలో పత్తి పంటను సాగు చేయడం జరిగిందని, వేసిన పంటకు విత్తనాలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ కూలీలకు కూలి మిగతా ఖర్చులన్నీ ఎకరాకు 70 వేల వరకు ఖర్చు అయ్యాయని గుర్తు చేశారు వర్షాలుసకాలంలో పడకపోవడంతో నీళ్లు లేక ఎర్ర తెగులుతో పంట గిటారుగా మారి ఎర్రగా ఉందని దీంతో పత్తి చేను కాయలు తక్కువ మోతాదులో కాషాయని అందువల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు సిపిఎం బృందానికి తమ గోడును చెప్పుకున్నారు రైతు అప్పుల ఫాలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని చేసిన కష్టం కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గారికి తెలిపారు . వర్షాలు లేకపోవడం ఒక కారణం అయితే కరెంటు సరఫరా కూడా నిరంతరాయంగా రావాల్సింది కేవలం 10 గంటలు మాత్రమే ఇస్తుండడంతో బోర్లు ఉన్న కరెంటు లేక ఉపయోగం లేకుండా పోయిందని వారు అన్నారు కాబట్టి కరెంట్ సరఫరా పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దిగుబడి లేకపోవడంతో పంటలు రైతాంగం తీవ్రంగా నష్టపోయారని కాబట్టి వ్యవసాయ రుణాలన్నీ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరానికి 70 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వై ఎస్ ఐ శాఖకు సంబంధించిన అగ్రికల్చర్ ఏవో ఏడిఏ ఎండిపోయిన పంటల వద్ద సందర్శించి పూర్తి స్థాయిలో పంటల నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి అందజేయాలని ఈ సందర్భంగా దేశ నాయక్ వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా ఈ మధ్యకాలంలో తెలంగాణ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వివేదికలు నిర్మించిన ఆ వేదికల్లో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సైదులు అమ్రాబాద్ మండల కార్యదర్శి మల్లేష్ సిపిఎం నాయకురాలు దేవులి రైతులు వాల్యా లచ్చ గోపాల్ రాజు చాంప్లి గోపాల్ నాయక్ శ్రీను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి రీ సర్వే అదనపు కలెక్టర్ శ్రీను



కృష్ణా సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి) కృష్ణ మండల పరిధిలోని ముడుమాల్ దొడ్డి,మురహార్ దొడ్డి గ్రామ పరిధిలోని రైతులతో బుధవారం భూ భారతి భూ రీ సర్వేపై తెలంగాణ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి భూ రీ సర్వేకు రైతులు అందరూ సహకరించాలని అదనపు కలెక్టర్ శ్రీను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రీ సర్వే వల్ల అనేక రకాలైన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి రైతులందరూ తమ సహకారం అందజేసి వారి సమస్యల పరిష్కారం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, యస్ ఐ నవీద్, ఆర్ ఐ, శ్రీశైలం, గ్రామ సర్పంచ్ బాలరాజ్,ఉపసర్పంచ్ రంగమ్మ,పంచాయితీ సెక్రటరీ రాజు,జీ పి ఓ లు సునీత,బాలరాజ్, వెంకటయ్య, గ్రామ వార్డు సభ్యులు అధికార పార్టీ నాయకులు కాద్రు తమ్మప్ప, జీ బస్వరాజు,బీజేపీ పార్టీ నాయకులు దండు రాఘవేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు

## సేవా సంకల్ప్ అభియాన్‌లో సేవా కార్యక్రమం..

**వృద్ధులకు, చిన్నారులకు పండ్లు, పుస్తకాలు, పెన్నుల పంపిణీ..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా హనుమకొండ హంటర్‌రోడ్డులోని ఏకశిలా వృద్ధాశ్రమం, మల్లికాంబ మనోవికాస కేంద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, చిన్నారులకు పండ్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై వృద్ధులు, చిన్నారులకు పండ్లు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా డా.పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సమాజంలో ఆప్యాయత, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. వృద్ధులకు అండగా నిలవడం, పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలోని పెద్దలు, మనోవికాస కేంద్రంలోని చిన్నారులతో కొంత సమయం గడపడం సంతృప్తినిచ్చిందని, అవసరమైన వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ రావు అమరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందగట్ల సత్తన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్క సునీల్ గౌడ్, హనుమకొండ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాస్, పెరుగుసురేష్, అల్లం మల్లికార్జున రావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి భాస్కర్, జిల్లా కార్యదర్శి రావుల సతీష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన

**అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**





**పర్వతగిరి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్ర స్థాయి అధికారులతో సందర్శించారు. వీవోల సభ్యులతో కలిసి ఆర్గానిక్ పప్పు దినుసులు, మిల్లెట్స్,మిల్లు,అరటి,మరియు మోదుగు ఆకుల తో విస్తరులు, టిఫిన్ ప్లాట్,తదితర ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లును ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం, వివో బిల్డింగ్ కు స్థల పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు యూనిఫాం తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండేలా ఆయాలు చూడాలని ఆదేశం అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్ వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని అంగన్‌వాడీ సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఉట్టి తండలోని బుద్ధి మాధ్యమంతో ఉన్న పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలకరించి వారిని భవిత సెంటర్ల కు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజా, జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ చీదురు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల సేవలకు వీడ్కోలు..

**– ట్రెజరీ శాఖలో 40 ఏళ్ల పాటు సేవలందించిన జ్యోతి రావు స్వరూప..**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ట్రెజరీ శాఖలో సుమారు 40 ఏళ్ల పాటు నిస్వార్థంగా సేవలందించిన ఉమ్మడి జ్యోతి రావు స్వరూప పదవీ విరమణ చేశారు. చిన్న ఉద్యోగ స్థాయి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి కష్టపడి, నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ జిల్లా ట్రెజరీ అధికారి స్థాయికి ఎదిగారు. ఉద్యోగ ప్రస్థానంలో ఎన్ని ఉన్నత పదవులు చేపట్టినా నిరాడంబరంగా ఉంటూ సహోద్యోగులతో స్నేహపూర్వకంగా, గౌరవంగా మెలిగారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు. జ్యోతి రావు స్వరూప కఠిన పరిశ్రమ, నిజాయితీ, కర్తవ్యనిష్ఠ తమకు స్ఫూర్తిదాయకమని సహోద్యోగులు పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగాఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతతతో సాగాలని, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

# 14వ వార్డులో సమస్యలపై దృష్టి..





**– రెండు రోజుల్లో పరిష్కారానికి హామీ..**
**– కొక్కిరాల దీప్తి రాకేష్ రావు.**

**పరకాల, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో స్థానిక బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి, రాకేష్ రావు విస్తృతంగా పర్యటించారు. వార్డులోని వివిధ గల్లీల్లో తిరుగుతూ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీటి సరఫరాలో లో–ప్రెషర్ సమస్యతో పాటు పలు ప్రాంతాల్లో సక్రమంగా నీరు అందడం లేదని కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ కాలువలను సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు వీధుల్లో స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే నూతన సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ప్రజలు తెలిపిన సమస్యలపై కౌన్సిలర్ సానుకూలంగా స్పందించారు. డ్రైనేజీ క్లీనింగ్, వీధి దీపాల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. తాగునీరు, సీసీ రోడ్ల వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. వార్డును అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాడి భగవాన్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ బియా బానీ,వార్డ్ అధ్యక్షులు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు, నాయకులు బొల్లెద్ల కృపేందర్ రెడ్డి, ఎండీ మంజూర్ అలీ, ఎండీ ఖాజా, ఎండీ ఖలీమ్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి





**- రీ సర్వే పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి..**
**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సర్వేయర్లను ఆదేశించారు.

వేలేరు మండలం మల్లికుదురు గ్రామంలో భూముల కొలతల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది రైతుల భూములను రీ సర్వే చేశారని, ఇంకా ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉందనే వివరాలను సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వే జరుగుతున్న ప్రాంతంలోని రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రీ సర్వేలో పారదర్శకత, కచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే కీలకమని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ కోమీ, సర్వేయర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి







- **వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలి..**
- **టైం టేబుల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలి..**
- **కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, టైం టేబుల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి ఉదయం అల్పాహారంగా ఏమి అందించారు, వంటకాలు ఎలా ఉంటున్నాయి, ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరవుతున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, డార్మెట్రీలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు అవసరమైన ఫ్యాన్లు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. డార్మెట్రీలు, మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారా అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా, టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. అనంతరం వంటగదిని సందర్శించి వంట పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టైం టేబుల్ ప్రకారం అన్ని తరగతుల సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మెట్రీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, పాఠశాలలో వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, ఇతర ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. కూరగాయలు, నిత్యావసర సరుకులను తాజాగా, నాణ్యతతో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, తహసీల్దార్ కోమీ, వైస్ ప్రిన్సిపాల్ సజన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**– వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి..**
**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ సేవలకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించి, ఎంతమంది వైద్యులు, సిబ్బంది ఉన్నారు ఎంతమంది విధులకు హాజరయ్యారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అటెండెన్స్‌ను పరిశీలించడంతో పాటు మీ ప్రమాణం యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలపై ఆరా తీశారు. అనంతరం ల్యాబొరేటరీని పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్ అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, వారి ఆరోగ్య సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో అందించే సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మేఘన, తహసీల్దార్ కోమీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

**ప్రిన్సిపాల్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం..**

**పరకాల, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు సరిపడా బాత్రూమ్‌లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులు క్రీడలు ఆడేందుకు సరైన గ్రౌండ్, మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ గర్ల్స్ కన్వీనర్ శ్రీ వర్ష, పరకాల మండల అధ్యక్షుడు రాహుల్, అజయ్, బన్నీతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలి

**– ఉన్నత స్థానాలకు చేరుకుని సొంత గ్రామాలకు సేవలందించాలి**
**– కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. భవిష్యత్తులో తమ సొంత గ్రామాలకు సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వేలేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను బుధవారం కలెక్టర్ సందర్శించి పాఠశాలలోని వసతులను పరిశీలించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులు, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి నిర్ణీత సమయాను సారం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం కూరగాయలు, నిత్యావసర సరుకులు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. తరగతి గదుల్లోని ఫ్యాన్ల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. డార్మెట్రీ రూమ్‌లను సందర్శించిన కలెక్టర్ ఒక్కో గదిలో ఎంతమంది విద్యార్థినులు ఉంటున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు అన్ని డార్మెట్రీ రూమ్‌లకు మెష్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించి తమ గ్రామాల అభివృద్ధికి సేవలందించేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, తహసీల్దార్ కోమి, జీసీడీవో సునీత, ఎంపీడీవో కిషన్, ఎంఈఓ చంద్రమౌళి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సేవల విస్తరణకు కృషి చేస్తా..

**ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.వి. శ్రీనివాస్ రావును పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో రాష్ట్ర పాలక మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు చేరేలా సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. రక్తదానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తిని మరింత విస్తరించి, అవసరమైన వారికి అండగా నిలిచేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, రెడ్డి జాగృతి నాయకులు గుర్రం ప్రభాకర్ రెడ్డి, రెంటాల కేశవరెడ్డి తదితరులు పాల్గొని ఇ.వి. శ్రీనివాస్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ సిబ్బంది కుటుంబానికి సీఐటీయూ అండ

**బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత**



**దేవరుప్పుల, సెప్టెంబరు 30 (ప్రజాజ్యోతి):** తోటి పంచాయతీ సిబ్బంది కుటుంబానికి సీఐటీయూ అండగా నిలిచింది. దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది దండు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సీఐటీయూ జిల్లా, మండల నాయకులు ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మండల యూనియన్ తరపున రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుం బానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగి కర్ణాకర్, జనగామ జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బస్వ రామచందర్, జిల్లా కోశాధికారి బత్తిని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, నాయకులు ప్రతాప్, ఎడెల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ డైరెక్టర్‌గా సోమిరెడ్డి ఘనవిజయం



**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కోలనుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతిరి సోమిరెడ్డి నలగొండ రంగారెడ్డి జిల్లా ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ డైరెక్టర్‌గా విజయం సాధించారు. ఆలేరులో బిఆర్ఎస్ పార్టీ గెలిచింది అంటే కాంగ్రెస్ పతనం మొదలు అవుతుందని అర్థం. ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది అన్నారు. అనంతరం ఎన్నికైన సోమిరెడ్డికి పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిజిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, బోట్ల యాదయ్య ఎగ్గిడి కృష్ణ, ఖలీల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**ఆలేరు సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది బోడ మల్లేష్, ఏదు జహంగీర్ కు గ్రామ సర్పంచ్ మొగులగాని నరసయ్య శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, వార్డు సభ్యులు కారే రాజు, గడ్డమీది వెంకటేష్, సీనియర్ జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, బుగ్గ నవీన్, సైదాపురం సురేష్,సీత శ్రీహరి, సుధ గానీ సత్తరాజయ్య, బిక్షపతి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత 36వ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ.. బుధవారంరోజు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ.... ఈ మహాసభలకు 29 రాష్ట్రాల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నవంబర్ 15న నల్లగొండ పట్టణంలో ఎన్జీ కాలేజీలో లక్ష మంది రైతులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలను రద్దు చేయాలని రైతులకు ఓటర్లకు మీటర్లు పెడతామని విద్యుత్ విపత్తు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు పెద్దలు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య,బొల్లెదు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరో నెట్వర్క్ లక్ష్యం

### స్వేరో సూర్యాపేట జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి) :** అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ధ్యేయంగా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరో సంస్థలకు, తెలంగాణ స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి ప్రసాద్ కృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మచ్చ నరసయ్య, బొల్లి కొండ వీరస్వామి సమక్షంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ భవన్ లో బుధవారం స్వేరో స్ సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పిడమర్తి దశరథ,ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల ఎల్లయ్య,ఉపాధ్యక్షులుగా బత్తినీ సరిత, కొత్త పుల్లయ్య, అధికార ప్రతినిధి గా నకిరేకంటి వెంకన్న,కోశాధికారిగా పెరుమాళ్ళ సరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రామస్వామి,సైదులు,ఎన్నుకోగా ప్రేరణ ఇన్చార్జిగా పెద్దపంగు ఉపేందర్ స్వేరో ను ఎన్నుకోవడం తోపాటు ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ గా నాగమణి, సంపత్, సతీష్, రేణుక తో పాటు పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ప్రసాద్ కృష్ణ మాట్లాడుతూ... అక్షరం- ఆరోగ్యం- ఆర్థికం- ఆత్మగౌరవం అనే లక్ష్యాలతో జ్ఞాన సమాజ నిర్మాణానికి నూతన కమిటి కృషి చేయాలని అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ స్ఫూర్తితో మహాత్మా పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, కాన్సిరాం ల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ సీనియర్ నాయకులు లలితా రాణి, మాతంగి రాములు, కొండ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవలో పారిశుద్ధ్య కార్మికుడికి సన్మానం



**నల్లగొండ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నకిరేకల్ మండల కేంద్రం: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, మండలాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మచారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నోముల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు పల్స సైదులును మండల స్థాయిలో ఉత్తమ సేవలందించినందుకు గుర్తించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బ్రహ్మచారి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవల వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. వారి సేవలను ప్రజలు గుర్తించి గౌరవించాలని, ప్రోత్సహించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలా గ్రామపంచాయతీల ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె, చేతి తొడుగులు, సబ్బులు తదితర నిత్యావసరాలను తప్పనిసరిగా అందించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

కార్యక్రమంలో ఎంపీఓ రజిత, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నర్సింగ్ ఎల్లయ్య, గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పల్లా జంగారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళులు





**దేవరకొండ, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి) :** దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాస్ రెడ్డి (రెడ్డి బుక్ సెంటర్) తండ్రి పల్లా జంగారెడ్డి మృతి చెందడం పట్ల దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జంగారెడ్డి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వారి స్వగ్రామమైన పడమటిపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పల్లా జంగారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పల్లా జంగారెడ్డి మృతి వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. ఈ అత్యంత విషాదకర సమయంలో కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే వెంట మారుపాకుల సురేష్ గౌడ్, దొండేటి మల్లారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని పల్లా జంగారెడ్డికి నివాళులు అర్పించారు.

# మూగ రోధ ఆగని రవాణా

**- గోవుల అక్రమ రవాణా వెనకున్న అధికారి ఎవరు? - ఆదివారం వస్తే చాలు వాళ్లంతా రోడ్లపైనే**

**చింతపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోనే అతిపెద్ద పశువులసంతగా(అంగడి)పేరుపొందిన కొండమల్లెపల్లి నుండి హైదరాబాద్ (వరకు)అక్రమంగా తరలించే గోవులను మాత్రం నివారించలేక పోతున్నారు.ఆదివారం వస్తే చాలు వందల కొద్ది పశువులు బులోరా వాహనాల్లో అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకునే అధికారులే కరువయ్యారు.ఈ గోవుల అక్రమ రవాణాలో ఓ అధికారి కీలకపాత్ర పోసిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మూగజీవుల రోదన ఆ అధికారికి కనిపిస్తున్న కనికరం లేనట్లుగా దళారులకు అండగా ఉండి పశువుల అక్రమ రవాణాకు ఆయన అండదండలు మెండుగా ఉన్నట్లు మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు.ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువుల సంతకి పరిసర ప్రాంతాల నుండి వేల కొద్ది పశువులు వస్తుంటాయి. పశువుల సంతలో సగానికిపైగా దళారులు లేదా వ్యాపారులు చట్టవిరుద్ధంగా కొనుగోలు చేసి కసాయిఖాణాలకు



తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇందులో సగానికిపైగా అధికారిక పత్రాలు అనుమతులు లేకుండా ఆవులు,లేగధూడలను డీసీఎం మరియూ బులోరో వాహనాల్లో అక్రమంగా తరలించడంపై ప్రజలు,జంతు ప్రేమికులు మండిపడుతున్నారు.ఇందులోనే బాగంగా గోవులను తరలింపుకు సరైన యాజమాన్య పత్రాలు,పశువైద్యుని ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాల్లో తరలిస్తే వాహనాల మీద,వాటిని తరలించే వ్యక్తులపైన క్రిమినల్ కేసులు అయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువులసంత (అంగడి)నుండి చింతపల్లి మీదుగా మాల్ పట్టణ కేంద్రంలోని ఓ గోదాములో దంపింగ్ చేయడంతో పాటు చింతపల్లి మండల పరిసర ప్రాంతాలకు సంబంధించిన 10 నుండి 15 బులోరా వాహనాల్లో అక్రమంగా తరలించే పశువులను మాల్ కి సమీపంలో ఉన్న ఓ గ్రామంలో రైతుల పొలాల్లో ఉంచి రాత్రి వేళల్లో హైదరాబాద్ కు తరలిస్తున్నారని సమాచారం. పశువులను తరలించే బులోరా వాహనాలు చింతపల్లి మరిసర ప్రాంతాలవే కావడంతో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ప్రతి ఆదివారం కొండమల్లెపల్లి పశువులసంత నుండి చింతపల్లి మీదుగా హైదరాబాద్ తరలించే అక్రమరవాణాకి కళ్లెం పడుతుందా లేక అక్రమార్కులకు అండగా నిలుస్తారా ఎదురు చూడాలి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి

**- కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం**
**- పీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఏఐసీసీ సభ్యుడు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఈ సంద ర్భంగా తనకు అవకాశం కల్పించిన ఏఐసీసీ అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పట్టభద్రుల సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపించేందుకు కృషి చేస్తానని రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలు, విద్య,యువతకు సంబంధించిన అంశాలతో పాటు పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున తనకు లభించిన ఈ అవకాశాన్ని బాధ్యతగా భావిస్తున్నానని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

# బాహ్య మూల్యాంకనం వద్దు, అంతర్గత మూల్యాంకనం ముద్దు





**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఎస్ఏ 1, ఎస్ఏ2 జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనం పెట్టడం వల్ల ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుంది దీన్ని తక్షణమే రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఘనసంతల మధుసూదన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం ఎఫ్ ఆర్ ఎస్ తో

**పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు గడసంతల మధుసూదన్**

మొదలు ఎండిఎం ఎఫ్ఏవన్‌బస్ లైన్ టెస్ట్ మొదలుపెట్టి అన్ని మొబైల్ యాప్ ద్వారా సమాచారం సేకరిస్తూ ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. దీని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బాహ్య మూల్యాంకనం ఉపాధ్యాయుల స్వేచ్ఛను అరిస్తుందన్నారు విద్యార్థులలో పరీక్షల భయాన్ని సృష్టిస్తుంది అంతర్గత మూల్యాంకరమే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగకరమన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు బోధ నేతల పనులకు ఎక్కువగా వినియోగించడం వల్ల పాఠశాల పనులకు మిగతం కలుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల వీరారెడ్డి మాట్లాడుతూ 7002 మెమోను వెంటనే రద్దుచేసి అంతర్గత మూల్యాంకర విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**- మాటూరులో 70వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ - ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**







**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు వారి శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతా యని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మండల లోని మాటూరు గ్రామంలో కీర్తిశేషులు తుమ్మల ప్రసూనారెడ్డి మెమోరియల్ ఛాంపియన్షిప్ 2026-2027లో భాగంగా 70వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటు నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కబడ్డీ వంటి దేశీయ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ కలిగి ఉన్నాయని ఇలాంటి పోటీల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని అవసరం ఉందన్నారు. క్రీడలో గెలుపోటములు సహజమని ఓటమి నుంచి పాటలు నేర్చుకొని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.

క్రమశిక్షణ పట్టుదల జట్టు స్ఫూర్తి కష్టపడే తత్వం క్రీడల ద్వారా అలవాటు పడతాయని పేర్కొన్నారు జిల్లాస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు క్రీడ వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి క్రీడలను కెరీర్ గా కూడా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం సహకారం అందించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు పీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

అనంతరం కబడ్డీ పోటీలో పాల్గొన్న క్రీడాకారులను వారు అభినందించి పోటీలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు, ఉపసర్పంచ్ రాములు, మండల విద్యాధికారి రఘురాం రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, పలు గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలు ఆరోగ్యానికి మేలు - సిడిపిఓ స్వరాజ్యం రేఖల





**ఆలేరు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** తల్లిపాలు పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు కరమని సిడిపిఓ స్వరాజ్యం రేఖల అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని షరాజీపేట సెక్టర్ నందు పోషనా మాస కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్యానికి సమతుల ఆహారం ప్రాధాన్యతను ప్రోత్సహిస్తుంది అని బిడ్డ యొక్క మెదడు రెండు సంవత్సరాల వరకు మాత్రమే అభివృద్ధి చెందుతుందని మొదటి 1000 రోజులలో అనగా గర్భంలో ఉన్న 270 రోజులు బిడ్డ మొదటి సంవత్సరం 365 రోజులు రెండవ సంవత్సరం 365 రోజులు ప్రాముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ రోజులలో ఎదిగిన మెదడు జీవిత కాలానికి కేవలం తల్లి తీసుకునే ఆహారంపై బిడ్డకి కేవలం తల్లిపాలు ఆరు నెలల వరకు పట్టించడం పై ఏడవ నెలలో అనుబంధ ఆహారం అందించడం బిడ్డకి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం అందించడం మాత్రమే మెదడు అభివృద్ధికి దోహదం చేస్తుందని ప్రతి పూటకు అన్నం పాలు గుడ్లు, కూరగాయలు పప్పు ఉండేలా చూసుకోవడం వల్ల అన్ని పోషకాలు శరీరానికి అందుతాయని తెలియజేశారు. పోషణ మాసంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్న ప్రసనాలు అక్షరాభ్యాసంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్, సెక్టర్ సూపర్వైజర్ ఆండాలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవేంద్రకుమార్ నీలం

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 30** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాలను దేవేంద్రకుమార్ నీలం బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ











సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థుల యోగక్షేమాలు, వసతులపై ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి విద్యా ప్రగతి ఎలా ఉందనే విషయాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ విద్య, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. పాఠశాలలోని ఆట స్థలం, డైనింగ్ హాల్, హాస్టల్‌లోని వసతులను పరిశీలించారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడికి తగిన ఫలితం రావాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఎల్బీ భుజంగరావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీఎంహెచ్వో రాజశ్రీ, డీఈవో పి. అశోక్, ఎంపీడీవో అనంతరావు, ఆర్ఐ ప్రవీణ్, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, పంచాయతీ సెక్రటరీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో డ్వాక్రా మహిళా సంఘం భవనానికి భూమిపూజ

- సర్పంచ్ మానేవ్వా గంగొండ చేతుల మీదుగా ప్రారంభం

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మానేవ్వా గంగొండ భూమిపూజ చేసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు శాశ్వత భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, ఉప సర్పంచ్ అట్కారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.



## వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా-2026

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్కామారెడ్డి: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కామారెడ్డి పట్టణంలోని





కళాభారతిలో బుధవారం జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం,




వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి కిసాన్ మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.



ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలు తదితర అంశాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన 42 ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. వీటిని పెద్ద సంఖ్యలో రైతులు సందర్శించి, వివిధ పంటల సాగు విధానాలు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు, అనుబంధ రంగాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును సర్పంచ్ మానేవ్వా గంగొండ, ఏఎంసీ చైర్మన్ బాలమణి బుధవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై వారు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సర్పంచ్, ఏఎంసీ చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### బీజేపీ ఆధ్వర్యంలో

## అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మండలం సబ్దల్‌పూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల అశోక్ మాట్లాడుతూ, సమాజంలో నిరంతరం ప్రజా క్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని అన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం వారికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు మెంబర్ బత్తుల సాయికుమార్, 5వ వార్డు నెంబర్ జక్కుల అనసూయ, జక్కుల గణేష్, చింతల రాజు, బత్తుల గణేష్, వినోద్, ప్రణయ్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్కాపూర్ ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్పలు!

- పారిశుద్ధ్యం పేరుతో బిల్లులా?
- గ్రామపంచాయతీ పరిధిలో అపరిశుభ్రతపై ప్రయాణికులు, గ్రామస్తుల ఆవేదన

**కొండాపూర్, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్పలు, వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. దీంతో అటుగా ప్రయాణించే ప్రయాణికులు, స్థానిక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాలు అపరిశుభ్రంగా





మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి ప్రాంతంలోనే చెత్తకుప్పలు పేరుకుపోయి ఉండటంతో దుర్వాసనతో పాటు పారిశుద్ధ్య సమస్య తలెత్తే పరిస్థితి నెలకొంది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన గ్రామపంచాయతీ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి పంచాయతీలో బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ.. ప్రధాన రహదారి పక్కనే చెత్తకుప్పలు పేరుకుపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు క్షేత్రస్థాయిలో సక్రమంగా జరుగుతున్నాయా? లేదా కేవలం బిల్లులకే పరిమితమవుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, నిత్యం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే చెత్త మళ్లీ పేరుకుపోకుండా పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీపై బురదజల్లడం సరికాదు

- రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోండి
- మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** మైనారిటీ మహిళలకు పంపిణీ చేసిన కుట్టు మిషన్లపై రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు బురదజల్లడం సరికాదని నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. మైనారిటీ మహిళలకు మంజూరైన 200 కుట్టు మిషన్లను ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమక్షంలో పారదర్శకంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మైనారిటీ మహిళలకు మరింత ప్రయోజనం చేకూర్చేలా మరో 500 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మంత్రి అజారుద్దీన్‌ను కలిసి కోరినట్లు చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 300 మంది మైనారిటీ మహిళలకు మంజూరైన కుట్టు మిషన్లను ఎవరికి పంపిణీ చేశారో వెల్లడించాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకుని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వివేకానంద, సుబుర్, మహేష్ చౌహన్, గోపాల్, మహితాబ్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికోడ్ మండలంలో బెల్టు షాపుల దందా.. మూడు పువ్వులు ఆరు కాయలు!

- ఉదయం నుంచే మద్యం తరలింపు.. గ్రామాల్లో 24 గంటలూ లభ్యతపై ఆరోపణలు
- కిరాణా దుకాణాల ముసుగులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటున్న బీఎస్పీ నేత పిప్పాడపల్లి మోహన్
- ఎక్సైజ్ అధికారుల కనుసైగలతోనే దందా సాగుతోందని ఆరోపణ
- జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రాయికోడ్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** రాయికోడ్ మండలంలోని పలు గ్రామాల్లో బెల్టు షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోందని బీఎస్పీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పిప్పాడపల్లి మోహన్ ఆరోపించారు. ఉదయం 6 గంటల నుంచే వైన్ షాపులు తెరిచి,వాహనాల ద్వారా గ్రామాలకు మద్యం తరలించి,కొన్ని కిరాణా దుకాణాలు, హోటళ్లకు సైతం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

**ఉదయం నుంచే మద్యం తరలింపు?**

మండల కేంద్రంలోని మద్యం దుకాణాల నుంచి నిర్వాహకులు ఉదయాన్నే మద్యం సీసాలను వాహనాల్లో తరలిస్తూ గ్రామాల్లోని బెల్టు షాపులకు చేరవేస్తున్నారని మోహన్ ఆరోపించారు. గ్రామాల్లో అనుమతులు లేని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారిక వివరాల ప్రకారం రిటైల్ మద్యం దుకాణాలకు నిర్ణీత వ్యాపార సమయాలు ఉన్నాయి. వ్యాపార సమయాల ఉల్లంఘనకు శాఖ నిబంధనల ప్రకారం జరిమానాలు కూడా ఉన్నాయి.




**గ్రామాల్లో 24 గంటలూ మద్యం?**

బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం లభించే పరిస్థితి ఏర్పడిందని మోహన్ పేర్కొన్నారు. రాత్రి వేళల్లోనూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం నిల్వలు ఉంచడం,నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు నిర్వహించడం వంటి అంశాలపై ఎక్సైజ్ శాఖలో ప్రత్యేక నిబంధనలు,శిక్షా చర్యలు ఉన్నాయని అధికారిక శాఖ సమాచారం వెల్లడిస్తోంది.

**యువతపై ప్రభావం**

గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువత చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం పెరుగుతోందని పిప్పాడపల్లి మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు,గొడవలు,సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.

**ఎక్సైజ్ అధికారుల తీరుపై ఆరోపణలు**

బెల్టు షాపుల వ్యవహారం ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగలతోనే కొనసాగుతోందని మోహన్ ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక ధృవీకరణ జరగాల్సి ఉందని,ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మద్యం సంబంధిత చట్టాలు,నిబంధనలను అమలు చేయడంతో పాటు అక్రమ మద్యం,మద్యం దుష్ప్రభావాలపై, వైన్స్ నిర్వాహకులు వాహనాల ద్వారా మద్యం సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉంది.

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి**

రాయికోడ్ మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించేల,వైన్ షాపుల నుంచి గ్రామాలకు మద్యం ఎలా తరలిపోతోందనే అంశంపై మరియు స్థానిక ఎక్సైజ్ అధికారులపై విచారణ చేపట్టాలని మోహన్ కోరారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న కేంద్రాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు రాయికోడ్ మండలంలోని మద్యం విక్రయాలు, వైన్స్ నిర్వాహకులపై ప్రత్యేక దృష్టి సారించి,అక్రమ బెల్టు షాపులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పిప్పాడ్ పల్లి మోహన్ కోరారు.

## సదాబహార్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడి సాధించాలి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** సదాబహార్ పత్తి విత్తనాలను సాగు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆదిత్య అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ టెరిటరీ సేల్స్ ట్రైనీలు సీహెచ్. సంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో రైతు లక్ష్మన్ గౌడ్‌కు చెందిన పత్తి పొలంలో ఆదిత్య అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సదాబహార్ పత్తి విత్తనాల సాగు విధానం, పంట యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటలో సరైన విత్తన ఎంపికతో పాటు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని వారు తెలిపారు. రైతులు వ్యవసాయ నిపుణుల సూచనలు పాటిస్తూ పంటను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ రామా గౌడ్‌తో పాటు రైతులు మల్లా గౌడ్, శంకరయ్య, వెంకటేష్, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా ముచ్చర్ల నాగరాజు



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్30 (ప్రజాజ్యోతి):-** భారతీయ జనతా యువ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా చిన్నకోడూరు మండలం ఓబులాపురం కు చెందిన ముచ్చర్ల నాగరాజు నియామకమయ్యారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే బుధవారం నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా నియమితులైన నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు,ఎంపీ రఘునందన్ రావు,జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ తోపాటు రాష్ట్ర నాయకత్వానికి, నా నియామకానికి సహకరించిన బిజెపి నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు .జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాటానికి ముందు వరుసలో ఉంటానన్నారు.

## వన మహోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించిన ఎంపీ



**సిద్దిపేట, సెప్టెంబర్ 30 ,(ప్రజాజ్యోతి):** సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 6న రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు చేపట్టనున్న విస్తృత మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరు కావాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లను ఆహ్వానించారు.బుధవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్‌ను ఎంపీ రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 6న నిర్వహించనున్న మొక్కలు నాటే కార్యక్రమం వివరాలను గవర్నర్‌కు వివరించి, ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానం అందజేశారు.రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు చేపట్టనున్న కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**చేర్యాల, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** పోషణ మాసం సందర్భంగా చేర్యాల ప్రాజెక్టు పరిధిలోని చేర్యాల సెక్టార్ స్థాయి సమావేశాన్ని బుధవారం గుర్జకుంట రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రమాదేవి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఒక పూట సంపూర్ణ పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అందువల్ల మహిళలు పోషకాలతో కూడిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు మాట్లాడుతూ 9వ జాతీయ పోషణ మాసం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఆహార వైవిధ్యాన్ని పాటిస్తూ పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రీస్కూల్ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని గ్రామస్తులను కోరారు. గర్భిణులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు, వార్డు సభ్యులు, సూపర్‌వైజర్ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఘనంగా పోషణ మాస వారోత్సవం



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):-** బాలింతలు గర్భవతులు పిల్లలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా ఉంటారని ఏసిడిపిఓ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలో బుధవారం అర్బన్ సెక్టార్ పోషణ మాస వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాస కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. సెక్టార్ వైజ్ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులను పిలిపించి మహిళలకు గ్రామస్తులకు చైల్డ్ లేబర్ యాక్ట్, పోషిక ఆహారం, చిన్నారుల చదువుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ బృందం చే ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీ లకు శ్రీమంతం కార్యక్రమశీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు

- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న పదకొండవ వార్డు మెంబర్ బేక్కంటి సునంద శ్రీనివాస్

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):** ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు పదకొండవ వార్డు మెంబర్ బేక్కంటి సునంద శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల సమయంలో తమ వార్డులో ఆడపిల్ల జన్మిస్తే సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఖాతా తెరిపించి ఇస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి బుధవారం వార్డుకు చెందిన ముగ్గురు ఆడపిల్లల పేరుతో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిపించి అందజేశారు. సబ్ పోస్టుమాస్టర్ హరీష్ చేతుల మీదుగా బేక్కంటి శ్రీహన్వి, తరిగొప్పుల శ్రీనిత్య, ఎలుముల యశ్వి పేర్లతో ఖాతాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బేక్కంటి సునంద శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచే వారి విద్య, భవిష్యత్తు అవసరాల కోసం తల్లిదండ్రులు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సుకన్య సమృద్ధి యోజన వంటి ప్రభుత్వ పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, సాధ్యమైన మేరకు అమలు చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. తన



వార్డులో ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఆడపిల్లలను భారంగా కాకుండా కుటుంబానికి, సమాజానికి భవిష్యత్తు ఆస్తిగా భావించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బేక్కంటి మురళి, కమ్మరి స్వామి, జ్ఞానేశ్వర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలోనే భూముల సర్వే చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** భూ భారతి కింద చేపడుతున్న భూ సర్వే, రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామము లో కొనసాగుతున్న భూ సర్వే, రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల సర్వేకు సంబంధించిన సమస్యలు చాలా కాలంగా ఉన్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియను చేపట్టిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత ఖచ్చితత్వంతో భూములను కొలిచేందుకు ప్రభుత్వం రోవర్ పరికరాలను సమకూర్చిందని తెలిపారు. వీటి ద్వారా భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేసే అవకాశం ఉంటుందన్నారు. భూముల కొనుగోలు, అమ్మకాల కారణంగా సర్వే నంబర్లలో సబ్ నంబర్లు మారడం, పట్టాదారు ఒకరు, కబ్జాదారు మరొకరు ఉండటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి





సమస్యలకు రీ-సర్వే ద్వారా పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియలో రైతులు, ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రీ-సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే భూముల సర్వే నిర్వహించాలని, ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చే యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు విజ్ఞప్తి చేశారు. యాసంగిలో నీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహసీల్దార్ రహమాన్, ఆయా మండలాల సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సిబ్బంది బాధ్యతల నిర్వహణపై చైర్మన్ ఆదేశం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యకలాపాలపై సమీక్ష





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అర్ధవార్షిక మహాజన సభ బుధవారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ అనంత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం రుణాలు, ఎరువుల విక్రయాలు, ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి దస్తారి అశోక్ మాట్లాడుతూ.. 2026 ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు డీసీసీబీ ద్వారా సంఘ సభ్యులకు అందించిన రుణాల వివరాలను వెల్లడించారు. ఈ కాలంలో 1,799 మంది సభ్యులకు రూ.15.04 కోట్ల స్వల్పకాలిక రుణాలు, 66 మంది సభ్యులకు రూ.2.60 కోట్ల దీర్ఘకాలిక రుణాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా 2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 672 టన్నుల యూరియా, 217 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 53 బ్యాగుల పొటాష్ విక్రయించినట్లు తెలిపారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ అనంత రెడ్డి మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో 18 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 2025--26 యాసంగి సీజన్‌లో 4,408 మంది రైతుల నుంచి 1,85,867.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులకు అందించిన రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించిన చైర్మన్.. సంఘం తరఫున అందించిన రుణాలను సక్రమంగా వసూలు చేయడంతో పాటు, ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.రైతుల ప్రయోజనాలను కాపాడుతూ పీఏసీఎస్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.సమావేశంలో వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు కర్ణం మురళి, సంఘ సభ్యులు నాలాచెరువు కృష్ణ గౌడ్, కోమిరిశెట్టి రమేష్ చందర్, హనుమంతరావు, ఉదండపురం నరసింహులు, పోతిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 నుంచి వరి ధాన్యం కొనుగోళ్లు

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సిద్దిపేట, సెప్టెంబర్ 30 , (ప్రజాజ్యోతి):** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్లను అక్టోబర్ 1 నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 424 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సమకూర్చాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ స్కేల్స్, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు తదితర సామగ్రిని తగినంతగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం రాకకు అనుగుణంగా అవసరమైన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనంగా హమాలీలను



అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.సన్నరకం వరి ధాన్యం కొనుగోళ్లకు ప్రతి కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఏడు వంగడాలకు సంబంధించిన సన్న ధాన్యానికే బోనస్ వర్తించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్దేశిత వంగడాల ధాన్యానికి గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించి, గన్నీల్లో నింపిన అనంతరం ప్రత్యేకంగా మార్కింగ్ చేయాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ మండలాల వారీగా వరి కోతల షెడ్యూల్‌ను సిద్ధం చేసి, గ్రామాల వారీగా ధాన్యం కొనుగోలు అంచనాలు, కోతల సమయ వివరాలను ముందుగానే సంబంధిత అధికారులకు అందించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖతో పాటు కొనుగోలు సంస్థలు తమ పరిధిలోని గోదాములు, నిల్వ స్థలాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న మొత్తం



నిల్వ సామర్థ్యం, ఖాళీ స్థలం, అదనంగా అవసరమయ్యే నిల్వ సామర్థ్యానికి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.లోతట్టు, వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా, అవసరమైతే సురక్షితమైన ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి అక్కడ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ డబ్ల్యూ సి , ఏ ఎం సి గోదాములతో పాటు అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ నిల్వ సౌకర్యాలను వినియోగించుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోకుండా కొనుగోలు చేసిన వెంటనే సకాలంలో తరలించేలా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మేరకు లారీలను ముందుగానే సమకూర్చి, ధాన్యం రాకకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులు



తీసుకువచ్చే ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అనవసర జాప్యం లేకుండా స్వీకరించాలని ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రవాణా, నిల్వ అంశాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపీకృష్ణ, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూపరాణి, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఎంపీఐ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాహ్య మూల్యాంకన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుంది

**సిద్దిపేట, సెప్టెంబర్ 30 ,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల జవాబు పత్రాలను బాహ్యంగా మూల్యాంకనం చేయాలన్న విద్యాశాఖ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని టీ పీ టీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి. తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బోధనకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం పునఃపరిశీలించాలని కోరారు.టీ పీ టీఎఫ్ సిద్దిపేట అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు, ఉపాధ్యాయుల సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా బూరుగుపల్లి, గాడిచర్లపల్లి, ఇమాంబాద్, లింగారెడ్డిపల్లి, మందపల్లి, కేసీఆర్ నగర్, రంగధాంపల్లి, మిట్టపల్లి తదితర పాఠశాలలను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. సమ్మేటివ్ అసెస్‌మెంట్ జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనానికి వేలాది మంది ఉపాధ్యాయులను వినియోగించడం వల్ల పాఠశాలల్లో సాధారణ బోధనా కార్యకలాపాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. సుమారు 33 వేల మంది ఉపాధ్యాయులు మూల్యాంకన విధుల్లో పాల్గొంటే విద్యార్థులకు బోధించే సమయం తగ్గిపోతుందన్నారు. అంతేకాకుండా మండల వనరుల కేంద్రాల్లో మూల్యాంకనానికి అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో లేవని తెలిపారు.విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాహ్య మూల్యాంకన విధానంపై ప్రభుత్వం పునరాలోచించి, జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు.జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా యూనిఫాంలు ఇప్పటికీ అందలేదని తిరుపతిరెడ్డి తెలిపారు. కొన్ని పాఠశాలలకు




యూనిఫాంలు వచ్చినప్పటికీ విద్యార్థులకు సరిపడే సైజులు లేకపోవడంతో వాటిని వినియోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య, కొలతలకు అనుగుణంగా నాణ్యమైన యూనిఫాంలను అన్ని పాఠశాలలకు వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఎస్జీటీ ఉపాధ్యాయులకు నష్టం కలిగించే జీవో 25ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై అదనపు పనిభారం తగ్గించేందుకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులను కల్పించాలని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీకి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి జూలై 2023 నుంచి పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు పి. శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సి. అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కే. తిరుపతి, జిల్లా కౌన్సిలర్ బి. మల్లేశం, ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీదేవి, శ్రీనివాస్, రాజమోహన్ గౌడ్, రాజు, రాజకుమార్, సుజాత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం పోస్టుకార్డు ఉద్యమం..

**అక్టోబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (హెచ్ -143)పిలుపు**




**పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జర్నలిస్టుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ -143) రాష్ట్ర కమిటీ దశలవారీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం అక్టోబర్ 8 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు 50 పైసల పోస్టుకార్డుల ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ విజ్ఞప్తులను పంపాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

పోస్టుకార్డుల్లో తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని, జర్నలిస్టుల ఆరోగ్య సేవల కోసం గతంలో అమలులో ఉన్న పథకాలను పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరాలని సూచించింది. జర్నలిస్టులు తమ పేరు, పని చేసే సంస్థ, జిల్లా వివరాలను నమోదు చేసి పోస్టుకార్డులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, హైదరాబాద్ చిరునామాకు పంపాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) నాయకులు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆర్థిక వివాదం చిచ్చు.. భర్తను హతమార్చిన భార్య, కుమారుడు



**అల్వాల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ ఆర్థిక వివాద నేపథ్యంలో జరిగిన హత్య కేసులో తల్లి, కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మచ్చబొల్లారం పెద్ద ఫార్మా రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న బొద్దు శ్రీనివాస్ (51) హత్యకు గురయ్యాడు. షేర్ మార్కెట్ ట్రేడర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను హత్య చేసిన కేసులో అతని భార్య బొద్దు రామాదేవి (45), కుమారుడు బొద్దు నిఖిల్ (24)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీనివాస్‌కు 2001లో రామాదేవితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కాగా, కుమారుడు నిఖిల్ (24), కుమార్తె నిఖిత (22) ఉన్నారు. గతంలో బాలానగర్‌లో వ్యాపారం నిర్వహించిన శ్రీనివాస్ గత కొంతకాలంగా షేర్ మార్కెట్ లావాదేవీల్లో భారీగా నష్టపోయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి తరచూ వివాదాలు చోటుచేసుకునేవని పేర్కొన్నారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో రామాదేవి గతంలో పోలీసులను, కోర్టును ఆశ్రయించగా, పెద్దల జోక్యంతో సమస్య పరిష్కారమైనట్లు తెలిపారు.నిద్రిస్తున్న సమయంలో దాడిఈ నెల 27వ తేదీ రాత్రి ఆర్థిక విషయాలపై శ్రీనివాస్‌కు కుటుంబ సభ్యులతో వివాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ నిద్రకు వెళ్లాడు. 28వ తేదీ తెల్లవారుజామున రామాదేవి, నిఖిల్ ఇంట్లో ఉన్న గొడ్డలితో నిద్రిస్తున్న శ్రీనివాస్‌పై దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. రామాదేవి శ్రీనివాస్‌ను అదుపులో ఉంచగా, నిఖిల్ ఆమెకు సహకరించినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో శ్రీనివాస్ మెడ, భుజం, వీపు భాగాల్లో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ఫిర్యాదుతో కేసు నమోదుఈ ఘటనపై మృతుడి తండ్రి బొద్దు కృష్ణ (78), తారామతిపేట నివాసి, సెప్టెంబర్ 28న ఉదయం సుమారు 10.30 గంటలకు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 954/2026, బీఎన్ఎస్ సెక్షన్ 103(1) రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో నిందితుల ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరించారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. ప్రశాంత్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం సెప్టెంబర్ 30న రామాదేవి, నిఖిల్‌ను అరెస్ట్ చేసింది. నిందితుల నుంచి లభించిన సమాచారంతో నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న ఆయుధంతో పాటు రక్తపు మరకలు ఉన్న దుస్తులను గుర్తించి స్వాధీనం చేసుకునే ప్రక్రియను పంచ సాక్షుల సమక్షంలో చట్ట ప్రకారం చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఫోరెన్సిక్, వైద్య, సాంకేతిక, ఇతర ఆధారాలను సేకరించి భద్రపరుస్తున్నామని తెలిపారు. అవసరమైన న్యాయపరమైన ప్రక్రియను పూర్తి చేసి నిందితులను సంబంధిత గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## పీవీ హైస్కూల్‌లో ఘనంగా విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకరణ




**మేడ్చల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మేడ్చల్‌లోని పీవీ హైస్కూల్‌లో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన భావన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా నూతన విద్యార్థి నాయకులను పరిచయం చేసి వారికి బాధ్యతలు అప్పగించారు. హెడ్ బాయ్‌గా శ్రీహర్ష, హెడ్ గర్ల్‌గా హాసిని బాధ్యతలు స్వీకరించారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమ నిబంధనలను పాటిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రామేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ నరసింహులు గౌడ్, ఇన్‌చార్జ్ అనిత ప్రియ, అఫ్రీన్ బేగం పేర్కొన్నారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పాఠశాల ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతంత్ర, వసంత, నజీమా, వ్యాయామ ఉపాధ్యాయుడు మోహన్, ప్రవీణ్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



**బషీరాబాద్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు.అనంతరం బషీరాబాద్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంపత్ కుమార్ తహసిల్దార్ సాహిదాబేగం సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప వివిధ శాఖ అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శిలు ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంగన్ మిలన్ సేవ





**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో అంగన్ మిలన్ సేవ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీపీ బీజేపీ సీని యర్ నాయకులు బాలేశ్వరం గుప్తా అన్నారు. బుధ వారం మండల పరిధి లక్ష్మీనారాయణపూర్, అగ్గనూరు, తిమ్మాయిపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్త, ఆయమ్మలను శాలువాలతోసన్మానించారు. అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నా రులు, గర్భిణీ మహిళలతోముచ్చటించారు. కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరిం చుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అంగన్ మిలన్-సేవా కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయ న్నారు. అంగన్వాడి కేంద్రాలు కేంద్ర నిధులతో నడుస్తున్నాయ న్నారు. మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ ఆశా కార్యకర్తల సేవలను గుర్తించడంతో పాటు వారిని సత్కరించడం. అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన, టీచర్లకు సన్మానం, చిన్నారులకు పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, ఉప సర్పంచ్ వెంకటేశం, అరుణ్ కుమార్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనుచూపుమేరా కనిపించని ఇంటిగ్రేటెడ్ పాఠశాల

- దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కోవడాన్ని ఖండిస్తున్నాం
- వ్యక్తిగత దూషణలను చేయడం సరికాదు
- అభివృద్ధి చేసి చూపించండి
- ప్రతిపక్షంలో ఉన్న మేము తప్పులను ఎత్తి చూపకూడదా



**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంతవరకు ప్రారంభం కూడా కాకపోవడం శోషనీయమని మండల బిఆర్ఎస్ నాయకులు అరవింద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మప్ప, లాలూ ముదిరాజ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంతవరకు ప్రారంభించకపోవడం ఏమిటన్నారు. కనీసం ఒక రాయి కూడా పాఠశాల నిర్మాణానికి వేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్న కాంగ్రెస్ నాయకుల మాటలు చేతలలో లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వ్యక్తిగత దూషణలు చేస్తూ ప్రతిపక్ష నాయకుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో అక్రమ మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇన్ని నెలలు గడిచిన కనీసం పాఠశాల ప్రారంభానికి ఒక ఇటుక కూడా పెట్టలేదన్నారు. అభివృద్ధి అభివృద్ధి అని చెప్పుకునే కాంగ్రెస్, చేతలలో అభివృద్ధి చేయకుండా సమయాన్ని వృధా చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అక్రమ ఇసుక, మట్టి వ్యాపారాలతో కాంగ్రెస్ లో కొంతమంది నాయకులు తల మునకలై మండల అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారన్నారు. బెన్నూరు గ్రామ ప్రాంతంలోని పొలాలు కాలుష్యం కోరల్లో చిక్కి కంపెనీ వెదజల్లే దుర్గంధాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజలు తాగే కాగ్నా నీటిని కంపెనీ కాలుష్య వ్యర్థాలు కలుషితం చేస్తూ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తాము చేస్తున్న కార్యకలాపాలను మానుకొని మండల అభివృద్ధిపై తమ దృష్టి సారించాలన్నారు. మండల అభివృద్ధికి తాము ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు. మండల అభివృద్ధిని మరిచి వ్యక్తిగత అభివృద్ధి కోసం పాకులాడే నాయకుల వ్యవహార శైలి పట్ల తాము తీవ్ర అసంతృప్తితో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో శరణ్ భూపాల్, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత



**- ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్, ఇద్దరు పరార్**
**- నిందితుల వద్ద నుండి 80 గ్రాములు డ్రగ్స్ పట్టివేత, 4 సెల్ ఫోన్లు సీజ్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** శంషాబాద్ పరిధిలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాను ఆర్జీఐఏ పోలీసులు అరెస్టు చేశారు వారి వద్ద నుండి 80 గ్రాముల మెథాంఫెటమైన్ (మెథ్), 4 ఎల్ఎస్డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకుని ముగ్గురు పెడ్లర్లను అరెస్ట్, మరో ఇద్దరు నిందితుడు పరారీ. పక్క సమాచారం మేరకు సోమవారం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంపత్ నగర్ రోడ్ లోని హెచ్ఎండీఏ నర్సరీ సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న హైదరాబాద్ కు చెందిన సయ్యద్ అలియాస్ లంబా, మహమ్మద్ ఇమ్రాన్ అలియాస్ సుకూర్, రహ్మానుద్దీన్ అలియాస్ లాలా ముగ్గురిని అదుపులోకి తీసుకుని సోదా చేయగా వారి వద్ద మత్తు పదార్థాలు లభ్యమయ్యాయి. నిందితుల నుంచి 4 మొబైల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు బెంగళూరు చెందిన జంషెడ్, సయ్యద్ జోహార్ మెహది పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడు లంబా పాత నేరస్తుడు. గంజాయి, మెథ్ పెడ్లింగ్ చేస్తుంటాడు. ఇతనికి బెంగళూరుకు చెందిన ప్రధాన పెడ్లర్ జంషెడ్ తో పరిచయం ఉంది. జంషెడ్ నుంచి డబ్బులు ఇచ్చి మెథ్ తెప్పించుకుని, ఏ2, ఏ3 ల ద్వారా స్థానికంగా అవసరమైన వారికి, సబ్ పెడ్లర్లకు అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకునేవాడు.

ఏ1 లంబాపై ఇప్పటికే 270కి పైగా చోరీ కేసులు ఉన్నాయి. ఏ2 ఇమ్రాన్ పై ఇప్పటికే 3 ఎన్డీపీఎస్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ మేరకు ఆర్జీఐఏ పీఎస్ లో క్రైమ్ నెం. 862/2026, సెక్షన్ 8(సి) తీ/ష 22(ఎ), 22(సి) ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నెట్వర్క్ లో మరింత మంది ఉన్నారా, డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎవరికి సప్లై చేస్తున్నారనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

నిందితులను పట్టుకున్న ఆర్జీఐఏ ఎస్హెచ్ఓ. సంజీవులు, డీఐజి. పవన్ కుమార్, సిబ్బందిని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందించారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి :** గంజాయి, ఇతర మత్తు పదార్థాల అమ్మకం, రవాణా, నిల్వ, కొనుగోలుపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీపీ తెలిపారు. మత్తు పదార్థాల బెడద లేని సమాజం కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

# అగ్రివర్సిటీలో అక్టోబర్ 2వ తేదీన ఘనంగా 157వ మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని అక్టోబర్ 2వ తేదీ(శుక్రవారం)న ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఆరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారని అల్దాస్ జానయ్య తెలిపారు. అదే విధంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు గౌరవ అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ప్రత్యేక అతిధులు గా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నం వెంకయ్య, జి. నర్సయ్య, గాంధీయన్ స్కాలర్ డాక్టర్ ఏ. రఘుకుమార్ లు కార్యక్రమం లో పాల్గొననున్నారని ఆయన వివరించారు. విద్యార్థులలో గాంధీ సిద్ధాంతలపై అవగాహన కల్పించటమే ప్రధాన ఉద్దేశ్యమని, తదనుగుణంగా మహాత్మా గాంధీ జయంతి రోజున రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాయాలలో నిర్వహించిన వ్యాసరచన మరియ వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందచేయనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.

**- పాల్గొననున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**- పిజెటిఎయూ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య**

## పదవి విరమణ పొందిన షేక్ లియకత్ ఆలీ!

**- 33 సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించిన ఆలీ**
**- ఆయనను ఘనంగా సన్మానించిన సహచర ఉద్యోగులు**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ లియకత్ అలీ 33 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకొని బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, షేక్ లియకత్ అలీని కార్యాలయ అధికారి, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఆయన అందించిన సేవ లను ఈ సందర్భంగా సిబ్బంది అభినందించారు. దీర్ఘకాలం పాటు కార్యాలయంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, తన సేవలతో సహచరుల మన్ననలు పొందిన షేక్ లియకత్ అలీకి అధికారులు, సిబ్బంది పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి బాలేశ్వరి, ఏవీఎస్ ప్రసాద్, టైపిస్టు అనిత, ఆఫీస్ సబార్డినేట్ ఫకీర్ చంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ భవాని నగర్ కాలనీలో సీసీ రోడ్లకు ?33 లక్షల నిధులు

**- యువజన కాంగ్రెస్ నాయకుడు అర్జున్ రెడ్డి నిరంతర పోరాటానికి దక్కిన ప్రతిఫలం**
**- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌తో అనునిత్యం కాలనీ సమస్యలపై పోరాడి భారీ నిధులు సాధించిన అర్జున్ రెడ్డి**
**- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ చొరవతో నిధుల మంజూరు**



**ఉప్పల్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్, న్యూ భవాని నగర్ కాలనీ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.33 లక్షల భారీ నిధులు మంజూరయ్యాయి. స్థానిక కాలనీ వాసి, మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి తన సొంత కాలనీ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారు కాలనీలో అధ్వాన్నంగా తయారైన అంతర్గత రహదారుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిన ఆయన అనునిత్యం ప్రతీ చిన్న,పెద్ద సమస్యపై దృష్టి సారిస్తూ పరిష్కారం కోసం పోరాడ తున్నారు.ఈ క్రమంలోనే కాలనీలో సీసీ రోడ్ల అత్యవసర పరిస్థితిని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ దృష్టికి పట్టుదలతో తీసుకెళ్లారు, అర్జున్ రెడ్డి చూపిస్తున్న నిబద్ధతను గుర్తించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అధికారులతో నేరుగా మాట్లాడి కాలనీకి రూ.33 లక్షల నిధులు మంజూరు చేయించారు నాయకుల మద్దతుతో పనుల ప్రక్రియ ను వేగవంతం చేయడం లో అర్జున్ రెడ్డి కీలక పాత్ర పోషించారు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అండతో స్థానిక యువ నాయకుడు అర్జున్ రెడ్డి అనునిత్యం కాలనీ సమస్య లపై వీధి వీధినా తిరుగుతూ పోరాడి,కాలనీకి ఇంత భారీ మొత్తంలో నిధులు సాధించనందుకు కాలనీ ప్రజలు మహిళలు విశేషంగా కొనియాడారు న్యూ భవాని నగర్ కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు అర్జున్ రెడ్డికి సహకరించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కాలనీ ప్రజలు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి**
**- ఎస్సీ సెల్ డివిజన్ కమిటీల ప్రకటనలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మేడిపల్లి డివిజన్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పంగ రాజుకు నియామకపు పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం పంగ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మేడిపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అప్పగించిన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కావాలి చంద్రయ్య, మేడిపల్లి డివిజన్ నాయకులు కాటపాక భరత్,కళ్ళేపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బి ఆర్ ఎస్ నాయకుల అరెస్ట్

ఇల్లంతకుంట సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా
కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇల్లంతకుంట మండలంలోని బీఆర్ఎస్ నాయకులతో పాటుగా, సామాజిక ఉద్యమకారుడు సావనపల్లి రాకేష్ ను



ఇల్లంతకుంట పోలీసులు బుధవారం రోజు ముందస్తు అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రభుత్వం అణిచివేయాలని చూస్తే సహించేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గొట్టపర్తి పరశురాములు, రాగిటి రమేష్, పట్నం శ్రీనివాస్, ఎంద్ర చందన్, గుంటి మధు, సామాజిక ఉద్యమకారుడు రాకేష్, రడం ప్రవీణ్, పట్నంశీను, గొట్టపర్తి ఆంజనేయులు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాకల్ దేవ్ పల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయి సురక్ష కార్యక్రమం నిర్వహించిన గ్రామ సర్పంచ్ .

ఎలిగేడు, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)
ర్యాకల్ దేవ్ పల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎంపీ డబ్ల్యూ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారి




సేవలను గుర్తించి శానిటేషన్ కు సంబంధించిన ,సబ్బులు గ్లౌజులు , బెల్లం తదితర వస్తువుల పంపిణీ చేసి సన్మానం చేశారు సిబ్బందికి ఇన్సూరెన్స్, ఆరోగ్య భద్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కుక్క అశోక్ వార్డు సభ్యులు, ఎడ్ల సతీష్, ఆసంపల్లి స్వప్న, మ డ్లపల్లి జయ, గుడికందుల చంద్రకళ, గొట్టి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాకల్ దేవ్ పల్లి లో పౌర హక్కుల దినోత్సవం.

ఎలిగేడు, సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి)
గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని ఎలిగేడు తహశీల్దార్ యాకన్న అన్నారు. బుధవారం ఎలిగేడు మండల లో ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ సర్పంచి అధ్యక్షతన గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ యాకన్న మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కులస్తులపై కుల వివక్ష రెండు




గ్లాసుల పద్ధతి అవలంబిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఎవరైనా కుల విపక్ష అంటరాని తనం చూపిస్తే చట్టపకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు, ఆర్ ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ శ్రవణ్ కుమార్, ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్ జిపిఓ, షఫీ, వార్డ్ సభ్యులు ఎడ్ల సతీష్, మాడ్లపల్లి జయ, గుడికందుల చంద్రకళ, ఆసంపల్లి స్వప్న, వడ్లపల్లి అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ లో పౌర హక్కుల దినోత్సవం

చొప్పదండి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం అర్నకొండ గ్రామంలో



బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పౌర హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి గౌరవంతో జీవించే అవకాశం రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి లక్ష్మి, ఆర్ఐ త్రిపాల్ సింగ్, గ్రామ పాలన అధికారి వెంకటరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సుద్దాల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,సెప్టెంబర్.30 (ప్రజాజ్యోతి):
కోనరావుపేట మండల సుద్దాల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో



సంఘం సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా పల్లి రఘు గౌడ్, ఉపాధ్యక్షుడిగా పల్లి సత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా బుర్ర మల్లేశం, పల్లి బాలయ్య, రమేష్, శ్రీనివాస్, జగదీష్, బుచ్చి రాములు, శ్రీనివాస్, రాములు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి, కుల బాంధవుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు పల్లి రఘు గౌడ్ తెలిపారు.

# పేదల కన్నీరు తుడిచేలా కలెక్టరేట్ పనిచేయాలి

**ప్రజల సమస్యలను కుటుంబ సమస్యలుగా భావించి పరిష్కరించాలి**
**ఉద్యోగుల పనితీరుపైనే ప్రభుత్వానికి మంచి పేరు.. చెడ్డ పేరు**
**కేంద్రంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్రానికి అవసరమైన పనులు సాధించుకుంటాం**
**గౌరవెల్లి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు**
**కరీంనగర్ అభివృద్ధిపై మరోసారి పూర్తిస్థాయి సమీక్షకు వస్తా**
**సీఎం రేవంత్‌రెడ్డి**

కరీంనగర్ బ్యూరో,, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):
సమస్యలు, బాధలు, నిస్సహాయతతో కలెక్టరేట్ గడప తొక్కే ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకం కలిగించేలా సమీకృత జిల్లా కలెక్టరేట్ పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించాలని, వారి కన్నీరు తుడవాలని సూచించారు. ప్రజలకు నమ్మకం, భరోసా కలిగించే విధంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలని అన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.51 కోట్లతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తదిత రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**రూ.1,096 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం:**

రూ.29.62 కోట్లతో నిర్మించనున్న మూడు తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల పనులకు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్లతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కేఎస్‌సీసీఎల్ స్పెషల్ గ్రాంట్స్ కింద రూ.21.60 కోట్లతో చేపట్టనున్న వరదనీటి మురుగు కాల్వల పనులు, రూ.25 కోట్లతో నిర్మించనున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు.అదేవిధంగా రూ.5.70 కోట్లతో నిర్మించిన సెంట్రల్ లైబ్రరీ, రూ.6.50 కోట్లతో నిర్మించిన కాశ్మీర్‌గడ్డ సమీకృత వెజ్–నాన్‌వెజ్ మార్కెట్, రూ.16.50 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఆర్ఎఫ్ కార్యాలయాలను ప్రారంభించారు.

**పేదలకు సేవ చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు అత్యంత నిరుపేద వర్గాలకు చేరేలా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని సీఎం అన్నారు. ప్రభుత్వ ప్రతినిధు





లుగా ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.
కలెక్టరేట్‌కు సహాయం కోసం వచ్చే ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులకు సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందిస్తారో, అదే విధంగా ప్రజల సమస్యల పైనా స్పందించాలని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు.

**ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం:**

ప్రజా పాలన ప్రారంభమైన సమయంలో ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించలేని పరిస్థితి రాష్ట్రంలో ఉండేదని సీఎం అన్నారు. ప్రస్తుతం జీతభత్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పదోన్నతులు, బదిలీలు, ఆరోగ్య భద్రత కార్డులు తదితర సమస్యలను ఉద్యోగుల సహకారంతో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.
రాష్ట్రంలో పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర విధానాల్లో సుమారు పదిన్నర లక్షల మంది ఉద్యోగులు నాలుగు కోట్ల మంది ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. సుమారు మూడు శాతం మంది ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవలు అందించడం ఎంతో బాధ్యతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి మంచి పేరు..**

**చెడ్డ పేరు ఉద్యోగుల పనితీరుపైనే..**

ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, రూపొందించే చట్టాలు, మంజూరు చేసే నిధులు, అనుమతులను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ఉద్యోగులదేనని సీఎం అన్నారు. ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, సేవలు సక్రమంగా అందకపోతే ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతుందని పేర్కొన్నారు.
కరీంనగర్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు కేంద్రం సహకరిస్తే అభినందించేందుకు తనకు ఎలాంటి సంకోచం లేదన్నారు.
ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, మిగిలిన సమయంలో కేంద్రంతో సఖ్యతగా ఉంటూ రాష్ట్రానికి అవసరమైన పనులు సాధించుకుంటామని స్పష్టం చేశారు.

**గౌరవెల్లికి పర్యావరణ అనుమతుల కోసం కేంద్రంతో సంప్రదింపులు**

గౌరవెల్లి రిజర్వాయర్ పనులు 98 శాతం పూర్తయ్యాయని సీఎం తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు కారణంగా మిగిలిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇటీవల అనుకూల తీర్పు వచ్చిన నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు.
వందల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు నిర్మించినా వాటి వినియోగానికి అవసరమైన అనుమతులు రాకపోతే ప్రయోజనం ఉండదన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**కంటోన్మెంట్‌లో రహదారికి 170 ఎకరాల డిఫెన్స్ భూమి:**

హైదరాబాద్ నుంచి కరీంనగర్, నిజామాబాద్ తదితర ఉత్తర తెలంగాణ జిల్లాలకు రాకపోకలకు కంటోన్మెంట్ ప్రాంతం బాటిల్‌నెక్‌గా మారిందని సీఎం అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలను ప్రస్తావించారు. 2023 డిసెంబర్‌లో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆరు నెలల్లోనే కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి 170 ఎకరాల డిఫెన్స్ భూమిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పగించిందని తెలిపారు. బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే కారణంగా ఇబ్బంది ఉన్న ప్రాంతంలో టన్నెల్ రోడ్డు నిర్మాణానికి కూడా అనుమతులు లభించాయని చెప్పారు.
రూ.5 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్లు ఏడాది కాలంలో అందుబాటులోకి వస్తాయని సీఎం తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన పనులకు సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపడం మన బాధ్యత అన్నారు.

**అభివృద్ధి కోసం సిద్ధాంత వైరుధ్యాలను పక్కనపెడతాం:**

ప్రజల అభివృద్ధి కోసం సిద్ధాంతపరమైన వైరుధ్యాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించేందుకు మరోసారి జిల్లాకు వస్తానని సీఎం ప్రకటించారు.

**ఘన స్వాగతం.. సన్మానం:**

జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌ను సీఎం సందర్శించి వేద మంత్రాలు, సర్వమత ప్రార్థనల మధ్య కలెక్టర్ చిత్రా మిశ్రాను కుర్చీలో కూర్చోబెట్టారు.
అనంతరం ఇన్‌చార్జి మంత్రి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేట్ చాంబర్‌ను పరిశీలించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక ఆహ్వానితులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# సంఘ్ పరివార్ లేని భారత్‌ను ఊహించలేం

## కాంగ్రెస్ లేని భారత్‌ను చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):
సంఘ్ పరివార్ లేని భారత్‌ను ఊహించుకునే పరిస్థితిలో ప్రపంచమే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.



కాంగ్రెస్ లేని భారత్‌ను చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంఘ్ పరివార్ ప్రస్తావన లేని సిలబస్ రూపొందించాలన్న సూచనలపై ఆయన తీవ్రంగా స్పందించారు.
370 ఆర్టికల్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని చెబుతారా? కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చూపిస్తారా? అయోధ్యలో రామమందిరం లేదని, బాబ్రీ మసీదు మాత్రమే ఉందని చెబుతారా? నిజాం, రజాకార్ల చరిత్రను ఎలా చూపిస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. సర్దార్ పటేల్ పాత్రను విస్మరించే ప్రయత్నాలను ప్రజలు అంగీకరించరన్నారు.
హిందూ దేవుళ్ల మధ్య విభజన సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రాముడు, శివుడి పేరుతో దైవాన్ని విభజించాలనుకుంటే హిందూ సమాజం స్పందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు.
అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్లతో చెత్త నిర్వహణ, డ్రైనేజీ, వరద నియంత్రణ, నదీతీర అభివృద్ధి, పట్టణ రవాణా తదితర పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో సెంట్రల్ లైబ్రరీ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఆర్ఎఫ్ భవనం, కశ్మీరీగడ్డలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించినట్లు వెల్లడించారు.
కరీంనగర్ టవర్ సర్కిల్‌లో పార్కింగ్ సమస్య పరిష్కారానికి రూ.25 కోట్లతో మల్టీలెవల్ కార్ పార్కింగ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు బండి సంజయ్ తెలిపారు. వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణానికి రూ.21 కోట్ల పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు.
కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణకు రానున్నారని బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాల కార్యక్రమంతో పాటు మెదక్‌లో జరిగే కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని చెప్పారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని బండి సంజయ్ విమర్శించారు. పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో మార్పు కోసం బీజేపీ పోరాడుతోందని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**- అనుమతి లేని డ్రోన్లు, డీజే ధ్వనులపై కఠిన చర్యలు**
**- పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**
**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

మంథని, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):
సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ 01 నుంచి నవంబర్ 012026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**– డీజే ధ్వనులు, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే ధ్వనుల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.
చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే ధ్వనుల వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే ధ్వనులను వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారు.
అయితే, కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని




సూచించారు. మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు నేటి ఉదయం 6.00 గంటల నుంచి నవంబర్ 1 ఉదయం 6.00 గంటల వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**– రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్–2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఏ) నుంచి (ఎఫ్) సెక్షన్ 22(2)(ఏ), (బి) సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్, 1348 నం. 9 ఫసలీ, పోలీస్ యాక్ట్–1861లోని సెక్షన్ 30 ప్రకారం నేటి ఉదయం 6.00 గంటల నుంచి నవంబర్ 1 ఉదయం 6.00 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.
ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.
బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## బ్లడ్ క్యాన్సర్ చిన్నారి వైద్యానికి
# మిస్ట్ విద్యార్థులు రూ.26వేలు వితరణ



**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** పట్టణానికి చెందిన కొరకోప్పు చార్లెస్ గత కొద్దిరోజుల నుండి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ, వైద్యానికి సరైన డబ్బులు లేకపోవడం, నిరుపేదలు అవటంతో, వైద్య ఖర్చులకోసం సోషల్ మీడియాలో ,పలు పత్రికలు చిన్నారి వైద్యం కోసం చేయూతనివ్వండి అని పలు వార్తల్లో వైరల్ కావడంతో, సోషల్ మీడియా చూసిన మిస్ట్ కళాశాల విద్యార్థులు, మేనేజ్మెంట్ ,అధ్యాపకులు సంయుక్తంగా చిన్నారి వైద్యానికి ఎంతో కొంత సహాయపడాలని, మానవతా దృక్పథంతో ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు అందరూ కలిసి రూ ..26వేల రూపాయలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కొన్ని సందర్భాలలో అనుకోని సంఘటనలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు మదర్ తెరిసా విద్యా సంస్థలు కచ్చితంగా అండగా ఉంటాయని, ఇదేవిధంగా పలువురు స్పందించి వైద్యానికి చేయూతనిస్తే చిన్నారి మంచిగా కోలుకొని బాగుంటాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ భార్గవ్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్రారావు, సిఎస్సి విభాగాధిపతి మారేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పంతంగి,మురళీకృష్ణ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించిన భీమిరెడ్డి



**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీ లో గల గోగినేని సీతారావమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. బుధవారం ఆమె దశదినకర్మ కావడంతో, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,చిలుకూరి నర్సారెడ్డి, కాల్నేని సత్య బాబు,అయినంపూడి నాగు, గ్రామస్తులు ఉన్నారు.

## మిస్ట్ అధినేత చలసానిని కలిసిన భీమిరెడ్డి సుబ్బారెడ్డి



**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు బుధవారం ఆయన జన్మదిన సందర్భంగా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించి,అనంతరం ఆయన మాట్లాడుతూ మిస్ట్ కళాశాల ఏర్పాటు చేయడంలో ఎంతోమంది విద్యార్థులకు చేయూతగా ఉన్నారని, ఎంతోమందికి ఉపాధి కల్పించారని, సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటూ, చలసాని సాంబశివరావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకొని ఆదర్శంగా ఉండాలని, భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు అందించి,ఇంకా అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరినారు. ఆయన వెంట కొత్తూరు సర్పంచ్, ఉప సర్పంచ్ లు అయినంపూడి శ్రీనివాసరావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల వెంకట్ రెడ్డి లు ఉన్నారు.

# నిబద్ధతకు గొప్ప వ్యక్తి వేణు సుధాకర్ రెడ్డి

◊ పదవీ విరమణ సందర్భంగా ఘన సత్కారం: ఐఎన్టియుసి కోటి




**సత్తుపల్లి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సింగరేణి జేవియర్ ఓసి లో గత 27 సంవత్సరాలుగా సుదీర్ఘంగా పనిచేసి, బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఫిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బద్రి పిల్లర్ గా కంపెనీలో 27 సంవత్సరాలు సుదీర్ఘకాలంలో ఎలక్ట్రీషన్ గా పదోన్నతి పొందినారని,వారు కంపెనీలో చేసిన క్రమశిక్షణ నిబద్ధత పనిచేశారని, వారి పూర్తి సర్వీసులో ఎటువంటి రిమార్క్ లేవని, వారికి ఉత్తమ అవార్డు వచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని, శేష జీవితం సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ జెనరల్ సెక్రెటరీ కాంత్ కుమార్, బ్రాంచ్ సెక్రెటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్సర్ పాషా, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జగదీష్ మరాటి, ఐవి రెడ్డి, రాంచందర్, కిషన్ రావు, చంద్రశేఖర్, షరీఫ్, గౌస్, రాము, లింగమూర్తి, గాలి వెంకటేశ్వర్లు, జనగామ శ్రీను,రమేష్, అశోక్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్లను
# అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ సెప్టెంబరు 30,(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 26 పతకాలు సాధించి 111 పాయింట్లతో ఓరల్ ఛాంపియన్ షిప్ గెలుపొంది రాష్ట్ర ఛాంపియన్లుగా కొత్తగూడెం జిల్లా నిలిచింది, ఈ సందర్భంగా విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బుధవారం రాష్ట్ర అథ్లెట్స్ కోచ్ నిర్వాహకులను క్రీడాకారులను అభినందించారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలలో మంచి భవిష్యత్ ఉందని ముఖ్యంగా అథ్లెటిక్స్ లో రాణించడం ద్వారా పోలీస్,ఆర్మీ, రైల్వే తదితర క్రీడాకోటలలో మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అన్నారు, అదేవిధంగా చదువులో కూడా మెరుగుగా ఉండడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని,అథెటిక్స్ ద్వారా ఏకగ్రత, పట్టుదల,నిరంతర శ్రమ ద్వారా మంచి నైపుణ్యం గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. రాష్ట్ర ఛాంపియన్ లను ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత చెడు అలవాట్లకు దూరంగా అథ్లెటిక్స్ వైపు రావాలని కోరారు. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహీధర్ మాట్లాడుతూ జిల్లా అథ్లెట్లు గత నాలుగు సంవత్సరాలనుండి రాష్ట్ర అథ్లెటిక్స్ విజేతలు గా రాణిస్తున్నారు అని ముఖ్యశీ గా చర్ల, కరకగూడెం,భద్రాచలం,గార్ల కు చెందిన గిరిజన యువతలు అథ్లెటిక్స్ లో జాతీయ స్థాయి లో పతకలు గెలుపపొందితున్నారు అని జిల్లా ఎస్పీకి వివరించారు, దానికి స్పందించిన ఎస్పీ చర్ల, దుమ్ముగూడెం లో పోలీస్ శాఖ అద్వర్యం లో 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ లను అందుబాటు లోకి తీసుకువచ్చమని, భవిష్యత్తులో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లు అక్కడ నిర్వహించడం ద్వారా మంచి టాలెంట్ వున్నా క్రీడాకారులు వేలుగు లోకి వస్తారాని సూచించారు.ఈ కార్యక్రమం లో అథ్లెటిక్స్ కోచ్ లు పి నాగేందర్, జే గిరి ప్రసాద్,డి.మల్లికార్జున్ లను శాలువతో ఎస్పీ శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్స్ ప్రెస్ చార్జీతో డీలక్స్ బస్‌లలో ప్రయాణం

◊ ఖమ్మంకు ప్రతి 8 నిమిషములకు ఒక బస్సు ◊ డిపో మేనేజర్ గురిజాల



**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్ చార్జీతో డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుండి సత్తుపల్లి- ఖమ్మం రూట్ లో తిరిగే డీలక్స్ బస్సులలో ఎక్స్ప్రెస్ చార్జి చెల్లించి, ప్రయాణికులు ప్రయాణించవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రతి 8 నిమిషములకు ఒక బస్సు తిరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి నుండి ఖమ్మం మొత్తం 99 ట్రిప్పులు బస్సులు తిరుగుతున్నాయని, ప్రయాణికులు సదవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలి అన్నారు. ఇప్పటివరకు డీలక్స్ బస్సులకు సత్తుపల్లి -ఖమ్మం చార్జి రూ..130 రూపాయలు ఉండగా,బుధవారం నుండి డీలక్స్ బస్సులలో రూ.. 120 రూపాయలు చార్జీ నిర్ణయించినట్లు ఆయన వివరించారు. సత్తుపల్లి- ఖమ్మం రూట్ లో మొత్తం 10 డీలక్స్ లు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.సత్తుపల్లి - విజయవాడ ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి- అశ్వరావుపేట కు ఇప్పటివరకు తిరుగుతున్న సర్వీసులతోపాటు అదనంగా 6 ట్రిప్పులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. సత్తుపల్లి అంకంపాలెం సాయంత్రం 6 గంటలకు విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఒక ట్రిప్పు అదనంగా నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వివరించారు. సత్తుపల్లి నుండి ఏలూరు 2 సర్వీసులు అదనంగా నడుపుకున్నట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి, అంకంపాలెం ములకలపల్లి, పొగళ్లపల్లి ,బూర్గంపాడు మీదుగా భద్రాచలానికి నూతనంగా ఒక పల్లె వెలుగు బస్సు నడుపుతున్నామని అన్నారు. సత్తుపల్లి నుండి లంకపల్లి, నీలాద్రి మీదుగా కొత్తగూడెం కు నూతన సర్వీస్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తోపాటు అసిస్టెంట్ మేనేజర్ జి. రజిత పాల్గొన్నారు.

# దుర్గంధంలో సింగారం పంచాయతీ..!

◊ పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

◊ అధికారులు మౌనం..

◊ రోడ్లపై పారుతున్న మురుగునీరు..

◊ పందుల సంచారంతో అంటువ్యాధుల భయం..

◊ సమస్యపై సింగారంలో బీఆర్ఎస్ పార్టీ నిరసన..!

◊ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిమాండ్..

◊ తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులతో బీఆర్ఎస్ ఆందోళన..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి : –** మణుగూరు సమితి సింగారం పంచాయతీలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని,గ్రామంలోని ప్రతి వీధిలో చెత్తకుప్పలు పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయని, డ్రైనేజీ కాల్వలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి చెరువులను తలపిస్తోందని మణుగూరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం సింగారం గ్రామంలో ప్రజారోగ్యాన్ని పట్టించుకోని పాలకుల తీరుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లడుతూ వీధుల్లో పందులు, దోమల సంచారం ఎక్కువై అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ దుస్థితిపై అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమే అయిందన్నారు. ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన పాలకుల వైఖరిని నిరసిస్తూ గ్రామస్తులు రోడ్డెక్కారని నాయకులు తెలిపారు. పంచాయతీలో పేరుకుపోయిన చెత్తకుప్పలు, గ్రామమంతా దుర్గంధంతో నిండిన మురుగునీటి కాల్వలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పాలక ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దీంతో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుండగా, పందుల సంచారంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడిందన్నారు.పిల్లలు, వృద్ధులు దోమల బెడదతో రాత్రిళ్లు నిద్రకు దూరమవుతున్న పరిస్థితి నెలకొందని నొక్కి చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులతో పాటు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# అనవసర విషయాల్లో తలదూర్చొద్దు..

◊ బాధ్యతతో విధులు నిర్వహించాలని హితవు..

◊ సిక్స్త్ బెటాలియన్ వసతులపై ఆరా..!

◊ సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకున్న డీఐజీ..

◊ మణుగూరు పోలీస్ స్టేషన్ లో డీఐజీ ఆకస్మిక తనిఖీ..

◊ డీఐజీకి స్వాగతం పలికిన డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు..









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి** బెటాలియన్ పోలీస్ సిబ్బంది అనవసర విషయాల్లో తలదూర్చొద్దని, ముఖ్యంగా పంచాయతీలలో అడుగుపెట్టదు అని సిక్స్త్ బెటాలియన్ డీఐజీ మురళీకృష్ణ అన్నారు. బుధవారం మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ న్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మణుగూరుకు చేరుకున్న ఆయనకు సబ్ డివిజన్ డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ పాటి నాగబాబు డీఐజీకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని సిక్స్త్ బెటాలియన్ సిబ్బంది వసతి సౌకర్యాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందిని పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలు, భోజన సదుపాయాలు, ఇతర మౌలిక వసతులపై సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి డీఐజీ మురళీకృష్ణ కీలక సూచనలు చేశారు. పోలీసు విధుల్లో అనవసర విషయాల్లో, ఇబ్బందులు తెచ్చిపెట్టే అంశాల్లో తలదూర్చకుండా నిబంధనల ప్రకారం బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమశిక్షణతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు.సివిల్, మరికొన్ని పంచాయతీలలో అడుగు పెట్టదు అని నొక్కి చెప్పారు. తలదుర్చిన సిబ్బందికి తగు చర్యలు తప్పని డీఐజీ హెచ్చరించారు.

# కనీస వేతనాల జీవో నెం 6ను అమలు చేయాలి

◊ లేబర్ కమిషనర్‌కు టియూసిఐ వినతి




**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపు మేరకు కలెక్టర్ ఆఫీస్ లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ని టి యు సి ఐ జిల్లా కమిటీ ప్రతినిధుల బృందం బుధవారం వినతి పత్రం అందజేశారు , ఈసందర్భంగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవో 6 అమలుకై స్పెషల్ స్క్వార్డు నియమించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ కనీస వేతనాల జీవో లలో 67 జీవోలను ఒకే గూడు కిందికి తెస్తూ కనీస వేతనల జీవో 6ను జూన్ ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామని కోటి మందికి కాంట్రాక్ట్ కార్మికులకు లబ్ది జరుగుతుందని ప్రకటించిన ముఖ్యమంత్రి ప్రకటనలు కాగితాల కే పరిమితమయ్యాయని అన్నారు. తక్షణమే సంఘటిత , అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు గ్రామపంచాయతీ, షాప్ ఎంప్లాయ్, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, ఆటోమొబైల్ తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 6 అమలు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు, ఇప్పటికే కార్మిక వర్గం ఎన్నో ఏళ్లపాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఒక్క కలం పోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందనీ అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 6 ప్రకారం వేతనాలు చెల్లించి కార్మిక వర్గానికి అండగా నిలవాలని లేనిపక్షంలో కార్మికులతో కలిసి పోరాట బాట పట్టాల్సివస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు,గోనెల.రమేష్, ఎదులాపురం గోపాల్ రావు,రాజశేఖర్, వి రమేష్, శ్రీహరి, పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా స్పోక్ పర్సన్‌గా నకరికంటి ఉమా నియామకం



**కొత్తగూడెం కలెక్టరేట్ ,పాల్వంచ/ సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి)** టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా స్పోక్ పర్సన్ గా విద్యావేత్త ఎల్.ఎల్.బి. ఎల్.ఎల్.ఎమ్, నకిరేకంటి ఉమా నియమితులయ్యారు, ఈ సందర్భంగా బుధవారం పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ నియమక పత్రాన్ని ఉమాకు అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లడంలో యువ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నకరకంటి ఉమా పార్టీ పట్ల చూపిన అంకితభావం, క్రియాశీలకంగా పనిచేసిన తీరును పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లాలోని ఎస్సీ వర్గాల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నగరకంటి ఉమా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ లకు పార్టీ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం తో పాటు పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ధార చిరంజీవి, పాల్వంచ టౌన్ అధ్యక్షులు గోలి సదాశివ, బిల్లా సుజిత్, బొల్లెపోగు రామకృష్ణ బొల్లె పోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

మొదటిపేజీ తరువాయి..

వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇదిలా ఉండగా.. రూ.2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ.2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ.2,000లోపే ఉన్నాయి.

## చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం

మొదటిపేజీ తరువాయి..

మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి

# అవుతారు

మొదటిపేజీ తరువాయి..

అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ  అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని..



పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్.. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోక్‌సభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజాప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవసరాన్ని పూర్తిగా వ్యతిరేకించడం లేదని కేటీఆర్ చెప్పారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సవరించడం అవసరమేనని పేర్కొన్నారు. అయితే ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే అత్యధిక ఓటర్ల తొలగింపు జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై తమ పార్టీ ఎన్నికల సంఘాన్ని సంప్రదించిందని.. అన్ని వర్గాలతో చర్చించి పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 2 ఏళ్ల సమయం ఉందని పేర్కొన్న కేటీఆర్.. అందువల్ల తమకు న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని వెల్లడించారు. ఎన్నికల ముందు ఎస్ఐఆర్ జరిగితే ఎదురయ్యే సమస్యలతో పోలిస్తే ప్రస్తుతం తమకు చట్టపరంగా ప్రశ్నించే సమయం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# సిద్దాపూర్ చెరువులో మట్టి తవ్వకాలపై స్థానికుల అభ్యంతరం

**వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పేరుతో మట్టి తరలింపు**

**వినియోగంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

**బతుకమ్మ నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని వైనం**

**నేను కాంగ్రెస్ కౌన్సిలర్ నన్ను ఎవరు అపలేరు**

**ఎవరికీ చెప్పు కొంటారో చెప్పు కొండి హుకుం జారీ**

**రెవిన్యూ మైనింగ్ అధికారులు లక్షల్లో లంచాలు ఇస్తున్నా..?**

**ఓట్లు వేసినంత మాత్రాన మీ హుకుం ఏమిటి దదా బాయింపులు..?**

**జిల్లా కలెక్టర్  చెరువులో మట్టి దోపిడీ పై విచారణ చేపట్టాలి**

**కాంగ్రెస్ అంటే  ప్రభుత్వం అంటే తెలియదా..? మా నాయకుడు కొట్టుకొమ్మన్నారు**

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ పరిధిలోని సిద్దాపూర్ గ్రామం ప్రస్తుతం వార్డు నంబర్ 7లో కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త  మితి మిరిన మాటలతో కాలని వాసులను బేధరిస్తు గ్రామ చెరువు ఉన్నా మట్టి తరలిస్తున్నారని కాలనీ వాసులు పేర్కొన్నారు.

బుధవారం మీడియాసమా వేశంలో  చేరువులో మట్టి దోపిడీవివరించారు గణేష్ నిమర్జనం కు రోర్డు మరమ్మత్తు లు చేస్తూన్నామని చెప్పి కౌన్సిలర్ భర్త





ప్రవేట్ రోర్డు పనులకు మట్టి మొరం త రలించి సొమ్ము చేసుకోను చున్నారని కాలని వాసులు తెలుపటం విశేషం. ఇప్పటి వరకు కోటి రూపాయల విలువ గల మట్టిని బయట వ్యారరులకు అమ్ము కొన్నారని పేర్కొన్నారు.ఈ మట్టి దోపిడీ పి స్థానిక తహసీల్దార్ మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించు కోవటం లేదనే విమర్శలు ఆదికంగా ఉన్నాయి.అక్రమంగ చేరువు మట్టి తరలిస్తున్నా తవ్వకాలు, మట్టి తరలింపు

అంశంపై సకాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేసిన ఘటనలు అధికంగా ఉన్నాయి.దేవుడి పేరు చెప్పి మట్టి దోపిడీకి కౌన్సిలర్ భర్త స్కెచ్ వేశారని

తెలుపు తున్నారు.వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం మట్టిని వినియోగించినట్లు చెబుతున్నప్పటికీ, ఎంత మేర మట్టి తవ్వారు? ఎంత మేర మట్టి అవసరమైంది? తవ్విన మట్టిని ఎక్కడ వినియోగించారు? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. తవ్వకాల కారణంగా చెరువు పరిసరాల్లో  బావి లోతు గుంతలు ఏర్పడ్డాయని,అందులో పశువు నీటి కోసం వెళ్లి ప్రమాధలు జరిగే అవకాశం ఉందని

పేర్కొన్నారు.వేంటనే  ప్రభుత్వ అధికారులు స్పందించి కోటి రూపాయల మట్టి విలువ రికవరీ చేయాలి పేర్కొన్నారు.వార్డు నంబర్ 7 కౌన్సిలర్ భర్త విష్ణువర్ధన్‌రెడ్డి  కాలని వాసులను బెదిరంపుల కు పాల్పపడటం మానుకోవలన్నారు.

మట్టి తవ్వకాల అంశంపై తహసీల్దార్‌ను సంప్రదించగా, తమ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఎలాంటి మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని, వినాయక నిమజ్జనం కోసం అవసర మైన మట్టిని వినియోగించుకోవాలని సూచినంచామని పేర్కొన్నారు.

**చెరువు కట్ట పరిస్థితిపై పరిశీలన అవసరం:**

మట్టి తవ్వకాల వల్ల చెరువు కట్టకు ఏమైనా నష్టం జరిగిందా? నీటి నిల్వ సామర్థ్యంపై ప్రభావం పడుతుందా? అనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సాంకేతికంగా పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రాబోయే బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చెరువులో నిమజ్జనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయా? లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలా? అనే విషయంపై అధికారులు ముందుగానే స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**సమగ్ర విచారణకు డిమాండ్:**

సిద్దాపూర్ చెరువులో జరిగిన మట్టి తవ్వకాలు, మట్టి వినియోగం, తరలింపు, అనుమతులు, చెరువు కట్ట పరిస్థితి తదితర అంశాలపై రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే ప్రజలను బెదిరించినట్లు వస్తున్న ఆరోపణలపై కూడా పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని వారు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు లేదా తరలింపు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆహార భద్రత చట్టం అమ లుపై కఠిన పర్యవేక్షణ

### అర్హులందరికీ రేషన్, పౌష్టి కాహారం అందేలా చర్యలు

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో జాతీ య ఆహార భద్రత చట్టం– 2013ను పకడ్బందీగా అమ లు చేసి, అర్హులైన ప్రతి ఒక్క రికీ రేషన్, పౌష్టికాహారం, ఆ హార భద్రత పథకాల ప్రయో జనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తె లంగాణ రాష్ట్ర ఫుడ్ కమిష న్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెండు రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమా





వేశంలో ఆయన పాల్గొన్నా రు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న గుడ్ల నాణ్యత ను సమావేశంలో చైర్మన్ ప రిశీలించారు.ఈ సందర్భం గా ఫుడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృ హాలు, రేషన్ దుకాణాల్లో నే మ్‌బోర్డులు ఏర్పాటు చేసి, సంబంధిత బాధ్యుల వివ రాలు, ఫిర్యాదు చేసే విధా నం, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రజ లకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించా రు. విద్యార్థులకు నాణ్యమై న, పౌష్టికాహారం అందించ డంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. క్షేత్ర పర్య టనలో భాగంగా ట్రైబల్ వె ల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశా లలు, జూనియర్ కళాశాల హాస్టళ్లలో నిర్వహించిన తని ఖీల సందర్భంగా భోజన వే ళలు, మెనూ అమలు, వం టగది పరిశుభ్రత, వంట సా మగ్రి నిర్వహణ, అధికారుల పర్యవేక్షణలో కొన్ని లోపా లు గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థు ల సంక్షేమం కోసం పెద్దఎత్తు న కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో సిబ్బం ది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆదేశించా రు.ఫుడ్ కమిషన్ సభ్యులు ఒరగంటి ఆనంద్ మాట్లాడు తూ, ఆహార భద్రత చట్టం ద్వారా అర్హులైన ప్రతి ఒక్క రికీ పౌష్టికాహారం పొందే హ క్కు కల్పించబడిందన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌ ష్టికాహారం, అవసరమైన వై ద్య సేవలు, ప్రత్యేక సంరక్ష ణ అందేలా చూడాలన్నా రు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు బాలామృతం, పాలు, గుడ్లు,

పాఠశాల వి ద్యార్థులకు నిర్దేశిత మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాల్సి ఉందన్నారు. ఆహార భద్రత హక్కుల అ మలులో ఉల్లంఘనలు చో టుచేసుకున్నా, పౌష్టికాహా రం అందించడంలో నిర్లక్ష్యం వహించినా బాధ్యులపై చ ర్యలు తీసుకునే అధికారం ఫుడ్ కమిషన్‌కు ఉందన్నా రు. అవసరమైన సందర్భా ల్లో నష్టపరిహారం చెల్లించేలా కూడా చర్యలు తీసుకోవచ్చ ని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జి ల్లాలోని 2,566 రేషన్ దుకా ణాల ద్వారా 2,27,477 రేష న్ కార్డులకు చెందిన 7,44,4 04 యూనిట్లకు ప్రతి నెల సుమారు 4,500 మెట్రిక్ ట న్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తు తం 20 రేషన్ డీలర్ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని, ఉ ట్నూర్, ఆదిలాబాద్ డివిజ న్ లలో చెరో 10 ఖాళీలు ఉ న్నాయని వివరించారు. కొ త్తగా జారీ చేసిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అర్హు లకు పంపిణీ చేస్తున్నామని, రేషన్ పంపిణీ ప్రక్రియలో పా రదర్శకతకు అత్యధిక ప్రాధా న్యం ఇస్తున్నామని తెలిపా రు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పా యిజనింగ్ ఘటనలు పున రావృతం కాకుండా పటిష్ట మైన ముందస్తు చర్యలు చే పట్టాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. క్షేత్రస్థా యి తనిఖీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిది ద్దాలని సూచించారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించడం, నిర్దేశిత మె నూను తప్పనిసరిగా అమ లు చేయడం, కుక్స్, హెల్ప ర్లు, వార్డెన్లకు అవసరమైన శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించ డం, కంప్లైంట్ బాక్సులు ఏ ర్పాటు చేయడం, మెనూ, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రదర్శించ డం తప్పనిసరి చేయాలని ఆదేశించారు.పాఠశాలలు, హాస్టళ్లలో పోషకాహారం, ప రిశుభ్రత, మౌలిక వసతుల పరిస్థితులను 'పోషణ్ చర్చ' యాప్ ద్వారా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ప ర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తె లిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగ త పరిశుభ్రత, పోషకాహా రం, మానసిక వికాసం, మా దకద్రవ్యాల దుష్ప్రభావా లపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. అన్ని పాఠశా లల్లో న్యూట్రీ గార్డెన్లను అభి వృద్ధి చేస్తున్నామని, విద్యా ర్థుల ఆరోగ్యం, పోషణ, పరి శుభ్రతకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్య వేక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ కమిషన్ చైర్మన్, స భ్యులకు పూల మొక్కలను అందించి స్వాగతం పలికా రు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్. ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవం తి, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, డీఆర్‌డీఓ రాథోడ్ రవీందర్, డీఎస్‌వో నందిని, డీఎం సు ధారాణి, డీఈవో మాధవి, డీఎంహెచ్‌వో సాధన, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికా రులు సోనియా, సునీత, సీ డీపీవోలు, ఎంఈవోలు, రేష న్ డీలర్ల సంఘం ప్రతినిధు లు, సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## పంటలకు కనీస మద్దతు ధర పెంపు

మొదటిపేజీ తరువాయి..

₹83, గోధుమలకు క్వింటాలుకు 25 చొప్పున పెంచారు.  ఢిల్లీ ట్రాఫిక్ నిర్వహణను మెరుగు చేయడం కోసం 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'  తీసుకురావాలని కేంద్ర కేబినెట్



నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 1,529 ట్రాఫిక్ సిగ్నల్స్ స్థిరమైన మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్నాయి. అయితే 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వచ్చిన తర్వాత ఈ సిగ్నల్స్ ట్రాఫిక్ రద్దీకి తగ్గట్లుగా సిగ్నల్ సమయాన్ని అవే అడ్జస్ట్ చేసుకుంటాయి. దీనిని మూడు విడతలలో (ఫేజ్‌లలో) అమలు చేయనున్నామని తెలిపారు. వేర్వేరు కారిడార్లలో వేర్వేరు సమయాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తారు. ఇందుకోసం కేంద్రం 1,790 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌తో కలిపి రెన్యూవబుల్ ఎనర్జీ సరఫరా చేయడం కోసం 1.86 లక్షల కోట్ల అంచనాతో కూడిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ ×××' పథకానికి కూడా మోదీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం ధార' పథకాన్ని తీసుకొచ్చింది. రూ. 1,86,405 కోట్లను ఈ పథకానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక, నూనె గింజల విషయానికొస్తే ఆవాల మద్దతు ధర క్వింటాలుకు రూ. 6,200 నుంచి రూ. 413 పెరిగి రూ. 6,613కి చేరిందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. అలాగే కుసుమలధర గత ఏడాది ఉన్న క్వింటాలుకు రూ. 6,540 నుంచి రూ. 675 పెరిగి రూ. 7,215కి చేరిందన్నారు. 2027-28 మార్కెటింగ్ సంవత్సరంలో 324 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి రైతులకు చెల్లించే మొత్తం విలువ రూ. 90,962 కోట్లుగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సుల ఆధారంగా, ఉత్పత్తి వ్యయం, 'ఎల్ నినో' ప్రభావంపై ఆందోళనలు, అలాగే అంతర్జాతీయ, దేశీయ ధరల పోకడలను పరిగణనలోకి తీసుకుని ఆరు రకాల రబీ పంటలకు కనీస మద్దతు ధర ను వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. 2026-27 పంట సంవత్సరానికి (జులై-జూన్) గోధుమల ఉత్పత్తి లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ 121 మిలియన్ టన్నులుగా నిర్దేశించింది. గోధుమ అనేది ప్రధాన రబీ (శీతాకాలపు) పంట. సాధారణంగా అక్టోబర్‌లో విత్తనాలు చల్లడం, ఏప్రిల్‌లో పంట కోత ప్రారంభమవుతాయి.

## అదనపు డిక్లరేషన్ తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఫారం-6తో పాటు జత చేసిన అదనపు సర్ డిక్లరేషన్‌ను తొలగించింది. అదనపు నిబంధన కేవలం సవరణ ప్రక్రియ జరిగే సమయంలో మాత్రమే వర్తిస్తుందని, సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం వర్తించదని తెలిపింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కూడిన పూర్తిస్థాయి కమిషన్ ఈనెల 26న సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈసీ నిర్ణయం ప్రకారం, సర్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇకపై ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సాధారణ ఫారం-




6ను మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం అదనపు డిక్లరేషన్ అందుబాటులో ఉంది. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే దరఖాస్తుదారులు తాము లేదా తమ తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు గతంలో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాల్లో ఉన్నారనే వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ అదనపు ప్రకటనను సర్ ప్రక్రియలో భాగంగానే ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే సవరణ పూర్తయిన ప్రాంతాల్లో దాని అవసరం ఉండదని స్పష్టం చేస్తూ తాజాగా ఆప్షన్‌ను తొలగించింది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్‌ను ఈసీఐనెట్ యాప్, పోర్టల్ నుంచి తొలగించారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) వెబ్‌సైట్లలోనూ ఇదే మార్పు చేశారు. ఇక ఆయా రాష్ట్రాల్లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పౌరులు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారం-6లో అవసరమైన వివరాలను మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఫారం- 6కు జత చేసిన అదనపు డిక్లరేషన్ కేవలం సర్ ప్రక్రియ కోసమేనని అందులో ఈసీ పేర్కొంది. సర్ అమలు లేని సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం వర్తించే సాధారణ ఫారమ్‌లనే ఉపయోగిస్తామని స్పష్టం చేసింది. దీంతో సర్ పూర్తయిన ప్రాంతాల్లో సాధారణ ఫారం-6 ప్రక్రియకు తిరిగి వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియలో అదనపు సర్ వివరాలను అడగడం ఇకపై ఉండదు. ఫారం-6కు సంబంధించిన మార్పులపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు రావటం ఇటీవల వివాదాస్పదంగా మారింది. ఫారం-6లో చేసిన మార్పుల అంశం గతంలో ఎన్నికల సంఘంలోనే చర్చనీయాంశమైంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967